జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 13 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 158 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

### అభిశంసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్

మిగతా1 2లో..

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

### బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు

మిగతా 2లో..

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు



హైదరాబాద్,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ –టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు

మిగతా 2 లో..



# భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

- అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు
- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- నీట మునిగిన వరంగల్ జంటనగరాలు
- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు
- తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు
- సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
- ఉరుములు, మెరుపులతో వానలు పడే అవకాశం
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

హైదరాబాద్,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తు.. చర్యలు

మిగతా 2 లో..

## ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

### అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్,

మిగతా 2 లో..

## శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

### సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో దిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన


మిగతా 12 లో..

## ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించండి

- విచారణచేపట్టిన సుప్రీంకోర్టు
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత

మిగతా 2 లో..



## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

- ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు
- ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్



న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య

మిగతా 12 లో..

## మూడురాష్టాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

### ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం

### రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు– చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు– చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత

మిగతా 2 లో..

## బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

### భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన

### త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన



బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా

మిగతా 2 లో..

## చందానగర్‌లో భారీ దోపిడీ

ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు
బంగారం, వెంటి, నగదు అపహరణ
రంగంలోకి పోలీసులు..
గాలింపు ముమ్మరం

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది

మిగతా 12 లో..

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్
ప్రభుత్వానికి కోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి): గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు

మిగతా 2 లో..

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజాజ్యోతి): సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్.
విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొన్నటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రాలేట్లుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్తాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెత్తిపోయి మాట్లాడుతున్నాడు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తున్నాడు. పాక్ పన్నాగాలు తెలిసి మనం మొన్నటి ఆపరేషన్ సింధూర్ సమయంలో అవసరానికి తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్ముకుంటే జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిష్ దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదికన విభజించి చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామన్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఈ రకంగా ఈ నష్టం భూమ్యాకాశాలు ఉన్నంత వరకు తీరదనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులుతూనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గామ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వదలని కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ములుగా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిష్ విభజించి పాలించారు. ఇదే మా దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతల స్వార్థ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసే హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిడితో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా ద్విజాతిప్రాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిష్ ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుంటే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరించేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీష్ వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన మరా తగాదాలు కూడా దీనిని చిచ్చుగా చేశాయి. తూర్పు బెంగాల్‌ మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ – ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

మొదటిపేజీ తరువాయి..

జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించండి

మొదటిపేజీ తరువాయి..

మనోజ్ ఝా తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు– ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు– చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ–ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



మొదటిపేజీ తరువాయి..

సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు.

## ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ–సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు.

# భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు– ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం– ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

మొదటిపేజీ తరువాయి..

అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు–తో పాటు– ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు– సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ–సులో కేటీ–ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ–సులో వెల్లడించారు.

ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ–సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత



మొదటిపేజీ తరువాయి..

విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు– డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎఎ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు– ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# మూడురాష్ట్రాల్లో సెమి కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమి కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది.

# బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

మొదటిపేజీ తరువాయి..

వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు– ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు– తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.


## NOTICE

In pursuance of the Gazette Notification bearing S.O. No.2900 dated 24th October 2015 and duly amended by S.O.No.4120(E) dated December 2017 issued by Ministry of Agriculture and Farmers' Welfare, Government of India pertaining to 100% Water Soluble Mixture of Fertilizers; Agrisia Agro Private Limited hereby notifies that it intends to introduce following grades of 100% Water Soluble Mixture Fertilizers in the State of Telangana

| Grade of Fertilizer | Brand Name | Total N (% by weight) | Total P2O5 (% by weight) | Total K2O (% by weight) | Specifications |
|---|---|---|---|---|---|
| NPK 19:19:19 | Agrisia NPK 19:19:19 | 19 | 19 | 19 | N=19, P2O5 (WS)=19, K2O (Ws)=19, All w/w basis, minimum) |
| NPK 20:20:20 | Agrisia NPK 20:20:20 | 20 | 20 | 20 | N=20, P2O5 (WS)=20, K2O (Ws)=20, All w/w basis, minimum) |
| NPK 13:40:13 | Agrisia NPK 13:40:13 | 13 | 40 | 13 | N=13, P2O5 (WS)=40, K2O (Ws)=13, All w/w basis, minimum) |
| NPK 22:10:10 | Vytel NPK 22:10:10 | 22 | 10 | 10 | N=22, P2O5 (WS)=10, K2O (Ws)=10, All w/w basis, minimum) |
| NPK 14:48:00 | Vytel NPK 14:48:00 | 14 | 48 | 0 | N=14, P2O5 (WS)=48, K2O (Ws)=00, All w/w basis, minimum) |
| NPK 00:48:36 | Vytel NPK 00:48:36 | 0 | 48 | 36 | N=00, P2O5 (WS)=48, K2O (Ws)=36, All w/w basis, minimum) |
| NPK 00:48:47 | Vytel NPK 00:48:47 | 0 | 48 | 47 | N=00, P2O5 (WS)=48, K2O (Ws)=47, All w/w basis, minimum) |
| NPK 07:40:28 | Vytel NPK 07:40:28 | 7 | 40 | 28 | N=7, P2O5 (WS)=40, K2O (Ws)=28, All w/w basis, minimum) |
| NPK 07:07:40 | Vytel NPK 07:07:40 | 7 | 7 | 40 | N=7, P2O5 (WS)=7, K2O (Ws)=40, All w/w basis, minimum) |
| NPK 24:24:00 | Vytel NPK 24:24:00 | 24 | 24 | 0 | N=24, P2O5 (WS)=24, K2O (Ws)=00, All w/w basis, minimum) |
| NPK 00:09:46 | Vytel NPK 00:09:46 | 0 | 9 | 46 | N=00, P2O5 (WS)=9, K2O (Ws)=46, All w/w basis, minimum) |
| NPK 05:55:17 | Vytel NPK 05:55:17 | 5 | 55 | 17 | N=5, P2O5 (WS)=55, K2O (Ws)=17, All w/w basis, minimum) |
| NPK 00:40:37 | Vytel NPK 00:40:37 | 0 | 40 | 37 | N=00, P2O5 (WS)=40, K2O (Ws)=37, All w/w basis, minimum) |
| NPK 00:60:20 | Vytel NPK 00:60:20 | 0 | 60 | 20 | N=00, P2O5 (WS)=60, K2O (Ws)=20, All w/w basis, minimum) |
| NPK 12:11:18 | Vytel NPK 12:11:18 | 12 | 11 | 18 | N=12, P2O5 (WS)=11, K2O (Ws)=18, All w/w basis, minimum) |
| NPK 16:08:24 | Vytel NPK 16:08:24 | 16 | 8 | 24 | N=16, P2O5 (WS)=8, K2O (Ws)=24, All w/w basis, minimum) |

Other Specifications:-
Sodium as NaCl on dry basis per cent by weight, maximum = 0.5; Matter insoluble in water per cent by weight, maximum = 0.5; Moisture per cent by weight, maximum = 0.5; Lead (as Pb), per cent by weight, maximum = 0.003; Cadmium (as Cd), per cent by weight, maximum = 0.0025; Arsenic (as as), per cent by weight, maximum = 0.01

SUPPLY, STORAGE AND SALES OF ABOVE AGRISIA WSF GRADES IN THE STATE OF TELANGANA SHALL BE DONE AFTER 30 DAYS FROM THE DATE OF THIS NOTICE

AGRISIA

AGRISIA AGRO PRIVATE LIMITED
Regd Office- 42, Row House, Konark Nagar CHS 1, Vimannagar, Pune 411014, (M.S.), INDIA.
Sales Office - 410, Gulmohar Centre Point, Sopan Nagar Road, Vadgaonsheri, Pune 411014, (M.S.) INDIA.
Website - www.agrisia.in ; Email - sales@agrisia.in ; Customer Care - +919822126584

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

- స్వచ్ఛందంగా పాల్గొనండి - ప్రాణదాతలు కండి
- సామాజిక సేవకుడు చట్ల ఉమేష్



**బోథ్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో ఈనెల 13న సామాజిక సేవకులు, సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మంగళవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో యువకులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేడు మంచిర్యాల జిల్లాకు డా:విశారదన్ మహరాజ్ రాక

- మంచిర్యాల జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభ

**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** నేడు మంచిర్యాల జిల్లాకు డా:విశారదన్ మహరాజ్ వస్తున్నందున మంచిర్యాల జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభ ను నిర్వహిస్తు న్నట్లు మంచిర్యాల జిల్లా జేఏసీ కమిటీ,రాకేష్ రేగుంట డీఎస్పి చెన్నూర్ నియోజక వర్గ నాయకులు మంగళవారం తెలిపారు. సభా సమావేశ స్థలం మంచిర్యాల పాత కలెక్టరేట్ రోడ్డు భవన నిర్మాణ ఫంక్షన్ హాల్లో బుధవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ముఖ్య అతిధులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహరాజ్ ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని, మంచిర్యాల బీసీ ఎస్సీ ఎస్టీ, మైనారిటీ, అగ్ర కుల ప్రజా స్వామ్య వాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, టిఆర్ఎస్,బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఏ ఎస్ పి, బీఎస్పీ లలోని వివిధ రాజకీయ పార్టీల బీసీ,ఎస్సీ ఎస్టీ నాయకులు, న్యాయ వాదులు, ప్రతి పక్ష నాయ కులు,ప్రజా స్వామ్య వాదులు, విద్యార్థులు, మేధావులు, సమాజిక ఉద్యమ నాయకులు అందరూ ఈ సమావేశంలో అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.

## బీసీ రాజ్యాధికార సభ పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున బిసి రాజ్యాధికార సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకుడు పిల్లి మల్లయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో జరిగే బీసీ రాజ్యాధికార సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ హరి శంకర్ గౌడ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సంఘం సూర్యారావు జానయ్య యాదవ్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు పాల్గొంటున్నారు కావున జన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ఆడేపు లక్ష్మీనారాయణ, శ్రీరాముల భూమాచారి, కడార్ల నరసయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కోడి జుట్టు రాజన్న, సందే గోపాల్, కమ్మల విజయ ధర్మ, పురుషోత్తం, మామిడి విజయ్, దీపక్, శివతేజ తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాలలో హిందూ ఉత్సవ సంధి నాయకుల అరెస్ట్




**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** భాగ్యనగరం బంజారహిల్స్ లో పెద్దమ్మ తల్లీ గుడిని అక్రమంగా కూలగొట్టడం జరిగింది. దానికి నిరసనగా, మంగళవారం అదే గుడి వద్ద కుంకుమ అర్చన చేయాలి అనే రాష్ట్ర హిందూ సంఘాల పిలుపు మేరకు అందులో పాల్గొనడానికి వెళుతున్న మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నగర నాయకులను ముం దస్తుగా మంచిర్యాలలో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయినవారిలో హిందూ ఉత్సవ సమితి నగర కార్యదర్శి కర్ణ కంటి రవీందర్, రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కొట్టే నటేశ్వర్ అడ్వకేట్, రామగిరి శ్రీనివాస్లు ఉన్నారు.

## ఎమ్మెల్యే కృషి వల్లే భారీ వాహనాల అనుమతి

- భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

**జన్నారం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే



వెడ్మ బొజ్జు పటేల్ కృషి ఫలితంగానే కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోని జన్నారం మండలం మీదుగా భారీ వాహనాల అనుమతి లభించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ అన్నారు. భారీ వాహనాల అనుమతి తీసుకురావడంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విజయం సాధించిన సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి మందపల్లి వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం.మండల మీదుగా భారీ వాహనాలను అనుమతించా లని ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న జన్నారం మండల వాసుల కల ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృషి ఫలితంగా నెరవేరిందని, మాట ఇచ్చారంటే తప్పని వ్యక్తి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అని కొనియాడారు. ఈ ర్యాలీలో ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, ప్యాక్స్ చైర్మెన్ అల్లం రవి,సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,దాముక కరుణాకర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సోహెల్ షా, అజ్మత్ ఖాన్,దుర్గం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులు త్వరలో ప్రారంభిస్తాం-ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి

- స్వయంగా రోడ్లను పరిశీలించి కొలతలేసిన ఎమ్మెల్యే
- వ్యాపారులకు ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా నిర్మాణం చేస్తాం అందరూ సహకరించాలి





**ఖానాపూర్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** గత ప్రభుత్వం లో రోడ్డు వెడల్పు పనులు అసంపూర్తిగా నిలిపివేయడం వల్ల ప్రజలకు వ్యాపారులకు అనేక ఇబ్బందులు కలిగి ఇప్పటికే రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరీ గాయి ఈ మేరకు స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నుండి కేవలం కాలేజీ కబ్రస్థాన్ వరకు ఒక సైడు రోడ్డు నిర్మాణాలు చేసి మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసి వదిలేశారు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ వివిధ కార్య క్రమాల్లో పాల్గొనే దాంట్లో భాగంగా ఖానాపూర్ క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక వ్యాపారులు కలిసి రోడ్డు వెడల్పుల్లో నిబంధనలను కొద్దిపాటి సడలించి నిర్మాణాలు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు దీంతో ఎమ్మెల్యే స్థానిక మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బందిని పిలిపించి స్వయంగా రోడ్డు వెంట నడుచుకుంటూ పనులను పరిశీలించారు కొంతమంది వ్యాపారులు కోర్టును ఆశ్రయించడం వల్ల పనులు నిలిచిపోయిన విషయాలు ఎమ్మెల్యేతో పాటు పలువురికి తెలిసిందే కాలేజీ కింది లైన్‌లో గల వ్యాపారులు చింతపండు వెంకట్రావు తంబాకు మహమ్మద్ గంప సదా ఆనందం షేక్ నజీర్ నల్ల రాజేశ్వర్ కన్న సత్తన్న లతో ప్రత్యక్షంగా మాట్లాడి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తో సమీక్షించారు. వ్యాపారులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేస్తాం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గత అనేక రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులు త్వరలో పూర్తి చేయడానికి పునుకుంటామని ఇందులో భాగంగా ప్రజలకు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభిస్తామన్నారు రహదారి 55 ప్లస్ 55 కాగా వ్యాపారుల కొంతమంది గృహస్థుల కోరిక మేరకు సడలించాలని కోరిన మేరకు పూర్తిస్థాయి విచారించి పనులు చేస్తామని ఎమ్మెల్యే వ్యాపారులకు హామీ ఇచ్చారు ఈ మేరకు పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భూషణ్ మాజీద్ నాయకులు రాజుర సత్యం జహీర్ ఖాన్ అసిఫ్ మదిరేసత్య నారాయణ శౌకత్ పాషా తో పాటు పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె.ఎల్ మహేంద్రకు ఘన నివాళులు

నివాళులు అర్పించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు

**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కె.ఎల్ మహేంద్ర 18వ వర్ధంతి సంధర్భంగా మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా లోని పోచారం మున్సిపాలిటీ పరిధిలో సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెముల లో మంగళవారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కె.ఎల్ మహేంద్ర చిత్రపటానికి పుష్పాంజలి అర్పిస్తూ ఘన నివాళులు ఘటించారు.ఈ కార్యక్రమంను పురస్కరించుకొని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, కామ్రేడ్ మహేంద్ర 1922 నవంబర్ 25 న హైదరాబాద్ లో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్య అభ్యసించే సమయంలో నిజాం సర్కార్ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అరెస్ట్ అయ్యారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశంలో ఉక్కుసిమెంట్, బొగ్గు గని కార్మికుల సమ్మెలకు నాయకత్వం వహించార న్నారు.1970 నుంచి 1982 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా కొనసాగి1996 నుంచి 2021 వరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షునిగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,1999 నుంచి 2001 వరకు ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య కు అధ్యక్షునిగా ఎన్నిక అయినట్లు తెలిపారు .2001 లో సింగరేణి బొగ్గు గని కార్మికుల సమ్మె కొనసాగుతున్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మె వలన నష్టాలు వస్తున్నాయి కనుక ఒక రోజు సమ్మె కు మూడు రోజుల వేతనం కోత విధిస్తామని చెప్పగా లాభాలు వస్తే లాభాల వాటాలో 10 శాతం వాటా ఇచ్చేందుకు ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థలలో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల వాటా హక్కు సాధించిన గొప్ప నాయకుడు కె.ఎల్ మహేంద్ర అని కొనియాడారు. ఎల్ల కాలం కార్మికుల మదిలో చిరస్థాయిగా ఉంటారని తెలిపారు.ఈ వర్ధంతి సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్







వేణు మాధవ్ తో పాటు ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,టి.శ్రీనివాస్, సత్యనారాయణ,ప్రతాప్ సింగ్,ఎం.డి, రఫిక్, మీరా ప్రసాద్,బాల్ రెడ్డి, అరుల్ కుమార్ తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నకలు ప్రతుల అందజేత



**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నకలు ప్రతులను మంగళవారం అందజేశారు. సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెముల, హైదరాబాద్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ గోదావరి ఖని లోని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరీ కి హైదరాబాద్ లో నివసిస్తున్న కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులకు రివైజడ్ పెన్షన్ ఆర్డర్ రాలేదని లేఖ ద్వారా తెలియజేయగా, స్పందించిన ప్రాంతీయ కమిషనర్ వెంటనే వారి కార్యాలయం లో ఉన్న సమాచారం మేరకు రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నకిలీ ప్రతులను పోస్ట్ ద్వారా అసోసియేషన్ కార్యాలయం కు పంపించారు. వాటిని రిటైర్డ్ ఉద్యోగుల కు అందజేశారు. ఈ సంధర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మరణించిన తరువాత వితంతువు/జీవిత భాగస్వామి కి పెన్షన్ త్వరగా పెన్షన్ అమలు కావాలంటే రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ అవసరం కాబట్టి రిటైర్డ్ ఉద్యోగులకు త్వరితగతిన ఆర్ పి.పి.ఓ లు అందజేయాలని సింగరేణి యాజమాన్యంకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులకు విన్నవించుకుంటున్నామని ఉన్నారు. తన పరిధిలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్న గోదావరి ఖని సీఎంపిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,సంయుక్త కార్యదర్శి గీస కనకయ్య, ఎం.రాజనర్సు,టి.శ్రీనివాస్, సత్యనారాయణ, అరుల్ కుమార్, బాల్ రెడ్డి,ప్రకాష్ రావు తదితరులు కూడా పాల్గొన్నారు.

## చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలి





మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్

**జన్నారం, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించా లని రాఘ వేంద్ర విద్యాసంస్థల చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఎర్రచం ద్రశే ఖర్ అన్నారు. మంగళ వారం రోజున జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరి మల జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినపుడే విద్యా ర్థులు అనుకున్నది సాదించ గలుగుతారని, కావున విద్యా ర్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డీన్ హేమలత షిండే,కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్,రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి రక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చేసిన ఎఫ్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 12(ప్రజాజ్యోతి) :** పేద ప్రజల ఆరోగ్యాలకు బాసటగా సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఉపకరిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు మంగళవారం ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో 22 మంది లబ్ధిదారులకుసీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేద ప్రజలు ఖర్చు చేసుకున్న దాంట్లో 30% తొ 70% వరకు డబ్బులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా శ్రీపాద శేషాద్రి బల సంకుల రాజేందర్ తో పాటు పలువురు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## మస్కాపూర్ హైస్కూల్‌లో అటల్ ఆలోచనాత్మక మెగా దినోత్సవం





**ఖానాపూర్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని ప్రభుత్వ మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అటల్ ఆలోచనాత్మక మెగా దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వాక్యూం క్లీనర్ లను తయారు చేసారని ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు తెలిపారు. కేంద్రప్రభుత్వ విద్యా విభాగం ఆధీనములో ఇప్పటికే నమోదు చేసుకున్న విద్యార్థులు ఉదయము 10 నుండి 11.30 వరకు ఐఎఫ్పీ ప్యానెల్ లో ఆన్లైన్ లో పాల్గొని ప్రాజెక్టులు తయారు చేశారు. దేశవ్యాప్తంగా 772 జిల్లాల్లో 11వేల పాఠశాలల్లోని కోటి మంది విద్యార్థులు పాల్గొన్నారు. మస్కాపూర్ పాఠశాల నుండి 5 బ్యాచుల్లో 30 మంది 10వ తరగతి విద్యార్థులు ఆన్లైన్ లో పాల్గొనే సృజనాత్మక పరికరం తయారు చేశారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లుతొంటి శంకర్ బాదోల్ల రవికుమార్ సయ్యద్ ఫరాజ్ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ లక్ష్యం

- మొట్టమొదటి విద్యార్థి పోరాట సంస్థ ఏఐఎస్ఎఫ్
- సామాజిక అసమతలపై ఎల్లప్పుడూ మా పోరాటం
- బోథ్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్




**బోథ్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు మున్సిఫ్ మాట్లాడుతూ దేశంలో విద్యార్థుల తరపున పోరాటం కోసం మొట్టమొద ఏర్పడిన సంస్థ ఏఐఎస్ఎఫ్ అని పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగప రంగా సమస్యల కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు. విద్యను ప్రతి ఒక్కరికి అందించేలా ప్రభుత్వంపై ఎప్పుడు ఒత్తిడి తెస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యా సమస్యలే కాకుండా దేశ పునర్నిర్మానంలో అభివృద్ధి పరంగా తన వంతు పాత్ర కృషి మరువలేనిదని తెలియజేశారు. దేశ స్వాతంత్ర సమరంలో సైతం పాల్గొన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి గోవర్ధన్, నరేష్, కార్తీక్, ముక్రం, విద్యార్థులు శివ, అరుణ్, సిద్ధార్థ్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలి

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)



**మంచిర్యాల, 12, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** వార్షిక ఏడాది 2024-25 కుగాను సింగరేణికి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్ పి-3, ఆర్కే-5 గనుల్లో మంగళవారం సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. 2024-2025 లాభాలను వెంటనే ప్రకటించాలని కార్మికులకు 35 శాతం వాటాను వెంటనే చెల్లించాలని గనుల మేనేజర్‌లకు వేరువేరుగా కార్మికుల సమక్షంలో వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-5 ఫిట్ సెక్రటరీ చిగురు లక్ష్మణ్, ఎస్ఆర్పి-3 ఫిట్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు సాయిల్లా శ్రీనివాస్, మిడి వెల్లి శ్రీనివాస్, బట్టు సురేం దర్, బందు శ్రీనివాస్, ఇత్తినేని వెంకటేశ్,చీకట్ల సాగర్, విజయ్, రామ్ రెడ్డి పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనులు త్వరగా పూర్తిచేయాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువలు, నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల నిర్మాణం కొరకు ఇరిగేషన్ శాఖ ద్వారా పెట్టిన భూసేకరణ ప్రతిపాదనలకు ఇప్పటి వరకు రెవెన్యూ, సర్వే అధికారులు తీసుకున్న చర్యల పై సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి ఇంకా పెగ్ మార్కింగ్ చేయని వాటిని పెగ్ మార్కింగ్ చేయించడం, సర్వే అయిన వాటికి అవార్డ్ పాస్ చేయాలని సూచించారు. కానాయపల్లి నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాట్ల పై సైతం సమీక్షించారు. నిర్వాసితులకు అవసరమైన సదుపాయాల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జి.సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం అధ్యక్షులు నిరంతరంగా పనిచేయాలి: ఎమ్మెల్యే






**దేవరకద్ర ఆగస్టు 12 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసము నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతనంగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. మంగళవారము దమగ్నాపురం గ్రామంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు సమీక్ష సమావేశం నిర్వహించి దశ దిశ నిర్దేశించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామాలలో పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన వారికి సూచించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసము నిరంతరంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

– ప్రతి పేద విద్యార్థులకు విద్య అనే పరిజ్ఞానం అందించాలి





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 12:** అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో టీచర్స్ కాలనీ,దేవ నగర్ కాలనీ బుడగజంగాల కాలనీ,ఎస్సీ కాలనీ లలో ప్రైమరీ స్కూల్స్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించిన అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి విద్య పరిజ్ఞానం అందించాలని నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరికి విద్యను అందించాలి,పేద ప్రజలు వారి పిల్లలను చదివించేందుకు దూర ప్రాంతాలకు పంపియకపోవడం తల్లిదండ్రులు దూర ప్రాంతాలలో పిల్లలను చదివించడంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కాబట్టి ఉచితంగా పేద పిల్లలకు విద్యా అవకాశాలను అందుబాటులో తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని,ఇట్టి అవకాశాన్ని ప్రతి పేద పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, బిఆర్ ఎస్ నాయకులు డిఇఓ,ఎంఇఓ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్ర సత్యం ముదిరాజ్ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే 30వ, వర్ధంతి వేడుకలు

**గద్వాల ఆగస్టు12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్,రాజీవ్ సర్కిల్ నందు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ముదిరాజ్ 30వ,వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి),రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు(అంజి)తో పాటు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు వంట భాస్కర్,ఎస్ వి ఆర్ రాజు యాదవ్,టి శ్రీను మాజీ కౌన్సిలర్,చేపల చిన్న, నెంబర్ నరసింహ,ఎర్రమట్టి వీధి రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా నిబద్ధతతో బోధించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచే విధంగా నిబద్ధతతో బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ కోడు మిత్ర పథకం కింద ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులు కంప్యూటర్ ద్వారా విద్యను నేర్చుకునేందుకు ఉన్నత పాఠశాలకు 10 కంప్యూటర్లు మంజూరు చేశారు. కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్నెట్, హెడ్ సెట్ లు ఏర్పాటు చేసి విద్యా సామర్థ్యాలు తక్కువ ఉన్న విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు ఆయన కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు చిన్న సంకలనం లెక్క ఇచ్చి పరిష్కరించమని అడిగారు. దాదాపు 8 నిమిషాలు వ్యవధి ఇచ్చిన ఒక్కరు సమాధానం రాయలేకపోయారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్ నిర్ఘాంతపోయారు. 10వ తరగతి విద్యార్థులు 6వ తరగతిలో ఉన్న చిన్న లెక్కను పరిష్కరించకపోవడం ఏమిటని లెక్కల మాస్టారును ప్రశ్నించారు. పద్ధతులు మార్చుకోవాలని, విద్యార్థులకు అంకిత భావంతో పాఠాలు బోధించాలని చెప్పారు. మళ్ళీ నెల రోజులకు వస్తానని ఎప్పటిలోగా లెక్కలలో విద్యార్థులు అభ్యసన సామర్థ్యం పెంచాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆత్మకూరు తహసిల్దార్ చాంద్ పాషా, సి.యం. ఒ మహానంది, మండల విద్యా అధికారి, ప్రధానోపాధ్యాయుడు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి





**మహబూబ్ నగర్ ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాల (పిల్లలమర్రి రోడ్) ఆవరణలో 75వ వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ షాషాబ్ గుట్ట ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం ఆనందంగా ఉందని, మహబూబ్‌నగర్ చుట్టుపక్కల వేల ఎకరాలకు పైగా అడవులు విస్తరించి ఉన్నాయని, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పట్టణంలోపల మొక్కలను పెద్ద ఎత్తున నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.హాఅధికారులు చెట్ల సంరక్షణ కోసం ఒక డ్యూటీ రిజిస్టర్‌ను నిర్వహించాలని సూచించారు. చెట్ల సంరక్షణకు ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, సమాజం, విద్యార్థులు, యువత, మరియు మహిళలు అందరూ కలిసి ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు. మొక్కలు నాటి నాలుగైదు సంవత్సరాలు సంరక్షిస్తే వందల సంవత్సరాలు మనకు గాలిని, ఫలాలను ఇస్తాయని,హాపచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు చేకూరుతుందని,హావిద్యార్థులు, యువకులు, మహిళలు, ఇతరులు ఒక ఉద్యమంలా చెట్లను విరివిగా నాటాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాకు 58 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వంచే లక్ష్యం నిర్దేశించబడిందని, కొన్ని శాఖలు, సంస్థలు తమ లక్ష్యాలను ఆగస్టు నెలాఖరులోపు సాధించాల్సింది. మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.హాభవిష్యత్ తరాలకు పచ్చదనం అందించడం మన బాధ్యత అని,హాప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనిహాకోరారు.హాప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చే తయారు చేసిన వనమహోత్సవం పై స్లోగాన్స్ పాంప్లెట్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, హార్టికల్చర్ అధికారి వేణుగోపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎ.నటరాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** డెంగ్యూ, చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి అక్కడ ఉన్న సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలలలో డెంగ్యూ కేసులు, చికెన్ గునియా కేసుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద 13 సబ్ సెంటర్ లు ఉన్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలిపారు. క్రిటికల్ సబ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయని అడగగా, క్రిటికల్ సబ్ సెంటర్లు మూడు ఉన్నాయి అవి క్రిస్టియన్ పల్లి, అప్పన్నపల్లి, ఏనుగొండ, సబ్ సెంటర్లో డెంగ్యూ, చికెన్ గునియా కేసులు ఎక్కువగా వచ్చాయని సంబంధిత అధికారులు తెలిపారు. కేసు వచ్చినా ఇంటికి వెళ్లి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వాళ్లకు అవగాహన కల్పించాలని, ఆ మూడు వార్డులలో శానిటేషన్ సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఫాగింగ్ మిషన్స్, హ్యాండ్ స్ప్రేర్, బ్యాటరీ ఆపరేటర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు విడిచి రోజు ఆ వార్డులలో స్ప్రే చేయాలని ఆదేశించారు. ప్రజల దగ్గరికి వెళ్ళినప్పుడు వాళ్లకు అవగాహన కల్పించాలని, నీళ్లు నిల్వ ఉండడం వలన లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వాళ్లకు అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపీ, మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎప్పుడు రోగులకు అందుబాటులో ఉంటూ దవాఖాన ప్రాంగణమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధోత్సవం





**దేవరకద్ర ఆగస్టు 12 ప్రజాజ్యోతి** రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధోత్సవ ఘనంగా మంగళవారం జరిగాయి. వేద పండితులైన ప్రమోద్ జోషి, రాఘవేంద్ర స్వామి బృందావనానికి అలాగే ఉత్సవమూర్తి విగ్రహానికి భక్తితో వేదమంత్రాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమం లో బ్రాహ్మణ మహిళలు అలాగే యువకులు పాల్గొన్నారు.తదుపరి వచ్చిన వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. బ్రాహ్మణులు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లకు 2వ విడత శిక్షణ

**గద్వాల ఆగస్టు12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలోని లైసెన్స్డ్ సర్వేయర్లకు రెండో విడత శిక్షణను ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు భూ కొలతలు,సర్వే శాఖ సహాయ సంచాలకులు రామ్ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 285 లైసెన్స్ సర్వేయర్లు ఉండగా ఇప్పటికే 285 మందికి శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని,మిగిలిన130 మందికి రెండో విడతగా 50 రోజులు ప్రభుత్వ పని దినాలలో సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

– రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ, రైతులు ఆందోళన పడి అవసరానికి మించి కొనుగోలు చేయవద్దని సూచించారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని సహకార వ్యవసాయ సంఘం ఎరువుల గోదాము, వినాయక సీడ్స్, పెస్టిసైడ్ షాపును కలెక్టర్ సందర్శించారు. పి. ఎ .సి.ఎస్ లో ఉన్న యూరియా నిల్వను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాకు అవసరమైన యూరియాను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డీలర్లు వెనువెంటనే డబ్బులు కట్టి యూరియా బస్తాలు తెప్పించుకోవాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులు యూరియా కొరకు ఆందోళన పడకుండా ప్రస్తుతం అవసరమైన మోతాదులో మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. యూరియా క్వింటాలు ఎంతకు కొంటున్నారు అని రైతులను ప్రశ్నించారు. క్వింటాలుకు రూ. 266 చొప్పున తీసుకుంటున్నామని రైతులు బదులిచ్చారు. అధిక ధరకు అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ చాంద్ పాషా తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విజయవంతమైన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

**గద్వాల ఆగస్టు12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భక్తుల పాలిట కల్పతరువు,మంత్రాలయం గురుసార్వభౌమ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ,ఆరాధన ఉత్సవాలు గద్వాలలో గత మూడు రోజులు పాటు ఘనంగా జరిగాయి.గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ లో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో పూర్వారాధన, మధ్యారాదన, ఉత్తరారాధన సందర్భంగా శ్రీ స్వామి వారి బృందావనానికి పంచామృతాభిషేకం,అష్టోత్తర పారాయణము, హస్తోదకం, మంగళహారతులు, రథోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉత్తరారాధన సందర్భంగా పవమాన హోమం, రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మన్నూరు ప్రహల్లాద చారి పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకునీ మొక్కులు సమర్పించుకున్నారు.



## బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**దేవరకద్ర ఆగస్టు 12 ప్రజా జ్యోతి** చిన్న చింతకుంట మండలం పల్లమరి గ్రామానికి చెందిన ఎల్. వెంకటన్న ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందడంతో, విద్యుత్ శాఖ ద్వారా 40 వేల రూపాయల ప్రమాద బీమా కు సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు మంగళవారం చెక్కును అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి కళ్యాణలక్ష్మీ చెక్కు అందించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర ఆగస్టు 12 ప్రజా జ్యోతి** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని ఇసరంపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ కు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించటమే లక్ష్యం

- సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య










**ఆత్మకూరు, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించటమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడులో మంగళవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వానకాల సీజన్లో వచ్చే వ్యాధుల నివారణలో భాగంగా సర్వోదయ సంస్థ గ్రామీణ ప్రజల కోసం ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం సమన్వయంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమా లకు ప్రభుత్వ శాఖల నుండి సహకారం అందిస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వోదయ సంస్థ ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ ఓ అన్నారు. సర్వోదయ సంస్థకు పూర్తి సహకారాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా అందిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్స్, డెంటిస్ట్, ఆఫ్తోమాలజిస్ట్ వైద్యులు రోగులను పరీక్ష చేశారు. అనంతరం రక్త పరీక్షలు, ఎక్స్ రే, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి డిఎంహెచ్ఓ గారి చేతులమీదుగా ఉచితంగా మందులు మరియు కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు సర్వోదయ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న సర్వోదయ సంస్థ రానున్న రోజుల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో సుమారు 512 మంది వివిధ వైద్య సేవలు, మందులు, కండ్ల అద్దాలు తీసుకోవడం జరిగింది. హ్యాండ్ ఆఫ్ హోప్ టీం లీడర్ జయరాజు మాట్లాడుతూ.. సర్వోదయ సంస్థతో కలిసి గత 15 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సందర్భంగా సర్వోద సంస్థ ఇంత పెద్ద మొత్తం లో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, మందులను మరియు వివిధ రకాల టెస్టులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ అప్ హోప్ సంస్థ డాక్టర్లు జితేందర్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్, భరత్, జనరల్ ఫిజీషియన్, సమాఖ్య, జనరల్ ఫిజీషియన్, మనోజ్ఞ, డెంటిస్ట్, డాక్టర్ సంపత్, ఆప్తమాలోజిస్ట్, పారామెడికల్ టీం రెడ్డి,రోహిణి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది ప్రణీత,పాల్ జిప్సన్, సర్వోదయ సంస్థ సిబ్బంది కవిరాజ్, రవీందర్, అక్తర్, వనిత, శ్రీలత, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై చర్యలు

- టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి



**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ (టీజీఆర్ ఎస్ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై, మంగళవారం నాడు హైదరాబాద్లో తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు, సీసీఎల్ఏ తెలంగాణ అసిస్టెంట్ సెక్రెటరీగా ఉన్న వి లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యల సంబంధించిన అంశాలపై చర్చించారు. అందులో భాగంగా జీపీఓ ఆర్డర్ల గురించి, ప్రొబేషన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యులరైజేషన్, ఉద్యోగుల నూతన హెల్త్ పాలసీ, తెలంగాణ ఇంక్రిమెంట్ 200 పెంపు, 30 శాతం పీఆర్సీ కొరకై, 61ఏండ్ల వారసుల ఉద్యోగాలు, అలాగే పూర్వ వి.ఆర్.ఏ ల సమస్యలపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ప్రస్తావించిన అంశాలపై టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి స్పందిస్తూ, ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటు వస్తున్నామని, ఉద్యోగులు అందరూ ధైర్యంగా ఉండి, మంచిగా పనిచేస్తూ ఇటు రెవెన్యూ శాఖకు, అటు ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ఇప్పుడు త్వరితగతిన జీపీఓ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని, తరువాత హెల్త్ పాలసీ విధి విధానాలు, అలాగే 61 సంవత్సరాల వారసుల సమస్యలు, ఇలా అన్ని ఒక్కొక్కటిగా త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని అని హామీ ఇచినట్లు నాయకులు మీడియాకు తెలిపారు. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో టీజీఆర్ఎస్ఏ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోమాండ్ల రాజు, రవి, కరుణాకర్, యాదేశ్ తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడము తన పూర్వజన్మ సుకృతం

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 12 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించే ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం నాణె నిత్యవసరాలను అందించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పనిక్ష్ తండా గ్రామంలోనిపేద కుటుంబానికి చెందిన కొర్ర మోహన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్లు సహాయం చేసి మండల కేంద్రంలో జోనుగోని అందాలు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, కొండాపురం గ్రామంలో ఐలగం వచ్చే కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం నిత్యావసరాలు ఇచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయ డమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, ఈ సహాయంలు వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, కోల సంపత్, వినోద్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ భూక్య బాద్రు నాయక్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో...” ఎల్లూర్ రంగంపేట గ్రామం”

- మొండ్రాయి వైపు మత్తడి..తిమ్మాపూర్ వైపు నీట మునిగిన అండర్ బ్రిడ్జి
- అయ్యో దేవుడా..మమల్ని కాపాడేదేవారు అంటున్న గ్రామస్థులు..







**సంగెం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** కొందరి అజ్ఞానం వల్ల తీసుకున్న నిర్ణయం మండలంలోని ఎల్లూర్ రంగంపేట బ్రతుకు చిత్రాన్ని మార్చేసింది. సమాజంలో బ్రతకవలసిన గ్రామస్థులం.. అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి వచ్చిందని గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు రంగంపేట చెరువు అలుగు పొంగుతుంది.మరోవైపు అండర్ బ్రిడ్జి మునిగిపోయింది.అయ్యో దేవుడా..మా గ్రామ ప్రజల గ్రహచారం బాగా లేనట్టుగా మా గ్రామానికి చెందిన పరుశురాములు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ ఊరి గ్రామస్తులు మంచం సహాయంతో అంబులెన్స్ దగ్గరికి తీసుకెళ్లారు.ఇక వరుణదేవుడు కరుణిస్తే కానీ తప్ప మా ఊరికి విముక్తి దొరకదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అండర్ బ్రిడ్జిలో వాటర్ లేకుండా చూసి కాపాడాలని స్థానిక ఎమ్మెల్యేను అధికారులను ఎల్లూర్ రంగంపేట గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## ప్రజలు వేసే ఓటు హక్కును కించపరుస్తున్న.. రాహుల్ గాంధీ

- బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల (ప్రజాజ్యోతి) ఆగస్టు 12 :** భారతదేశ ఔన్నత్యాన్ని దేశ ప్రతిష్టతను ప్రజా స్వామన్ని ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కించపరుస్తున్నాడని బిజెపి మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశభద్రతను దేశాన్ని విశ్వ గురువుగా అనేక సంస్కరణలతో భారత దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నాడని అన్నారు దేశ చరిత్రలో ఎక్కువ కాలం పరిపాలించిన చాణక్యుడి గా పేరు ప్రఖ్యాతులను పొందుతున్న నరేంద్ర మోడీ పాలనను రాహుల్ గాంధీ జీర్ణించుకోలేక దేశ ప్రజలను కించపరిచేలా ప్రపంచ దేశాల ముందు అవమానపరిచేలా ఓట్ల చోరీ పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నాడని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో దేశాభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ 18 గంటలు నిరంతరంగా శ్రమిస్తూ దేశ సైనికులకు మనో ధైర్యాన్ని అందించడంతో పాటు దేశ ప్రతిష్టతను ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా అసత్యపు ఆరోపణలను మానుకోవాలని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు.

## కార్యదర్శి అవినీతికి పాల్పడితే కింది సిబ్బందిపై చర్యలా..?

అవినీతికి పాల్పడిన కార్యదర్శిపై చర్యలకు డిమాండ్



**ఆత్మకూరు, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** అవినీతికి పాల్పడిన కార్యదర్శిని వదిలేసి.. కింది స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవటం సరైనది కాదని గూడెప్పాడ్ మాజీ ఎంపీటీసీ రజినీకర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం గూడెప్పాడ్ గ్రామంలో రజినికర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి క్రాంతి కుమార్ అవినీతిపై గతంలో డీపీవో కు ఫిర్యాదు చేసినట్లు రజినీకర్ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్టు వారు చెక్కుల రూపంలో పన్నులు చెల్లించగా అట్టి రూపాయలు గ్రామ పంచాయితీలో జమ చేసుకొని రికార్డులో నమోదు చేయకుండా ఆ డబ్బులు మళ్ళించుకొని అవినీతికి పాల్పడిన పంచాయితీ కార్యదర్శి క్రాంతి కుమార్ అవినీతికి పాల్పడినట్టు ఆయన తెలిపారు. ఈ విషయంలో కార్యదర్శి పై చర్యలు తీసుకోకుండా గ్రామ పంచాయితీలో పని చేస్తున్న చిన్న స్థాయి సిబ్బందిపై డీపీవో చర్యలు తీసుకోవటం సరైనది కాదని రజినికర్ రెడ్డి మండి పడ్డారు. వ్యవసాయ శాఖ వారు చెక్కుల రూపంలో ఇచ్చిన డబ్బులు కార్యదర్శి ఏం చేసారో తెలుపాలని, విచారణ అధికారుల నివేదిక గ్రామ ప్రజల సమక్షంలో చూపాలని వెంటనే కార్యదర్శి క్రాంతి కుమార్పై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేసారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న కార్యదర్శికి డీపీవో అండ దండలు కలిగి ఉండి కింది స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. గూడెప్పాడ్ గ్రామ పంచాయితీ అవినీతిపై కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఉప సర్పంచి వీసం శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్టు మాజీ చైర్మన్ కాంతాల కేశవ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి జనగాం సాంబయ్య, బిఆర్ఎస్ నాయకులూ కాంతల రవీందర్ రెడ్డి, రెమిడీ బుచ్చిరెడ్డి, చిమ్మని బిక్షపతి, రెమిడీ క్రిష్ణా రెడ్డి, బుర్ర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం

- రంగనాథన్ స్ఫూర్తిని కొనసాగించాలి-కిట్స్ ప్రిన్సిపాల్




**హసన్‌పర్తి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ సెంట్రల్ గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డా. ఎస్.ఆర్. రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రొ.కె.అశోకరెడ్డి ప్రారంభించారు. రంగనాథన్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీన్ అకాడెమిక్ వ్యవహారాలు ప్రొ.కె.వేణుమాధవ్ మాట్లాడుతూ గ్రంథాలయం పఠన నైపుణ్యాన్ని పెంపొందించే అభ్యాస దేవాలయమని, విద్యార్థులలో విద్యా నైపుణ్యం పెంపొందించడంలో గ్రంథపాలకులు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొ. వై. కోమల్ రెడ్డి మాట్లాడుతూ రంగనాథన్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రంథాలయ సిబ్బంది ఆధునిక సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కళాశాలతో పాటు గ్రంథపాలకుల పాత్ర ముఖ్యమని అన్నారు. గ్రంథాలయ కమిటీ చైర్‌పర్సన్ ప్రొ.బి.రమాదేవి మాట్లాడుతూ రంగనాథన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1957లో పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసిందని గుర్తుచేశారు. లైబ్రేరియన్ డా. కె. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేశంలో గ్రంథాలయ శాస్త్రాభివృద్ధికి రంగనాథన్ చేసిన కృషి వలననే ఈ రోజును జాతీయ గ్రంథపాలకుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో డీన్లు, విభాగాధిపతులు, పరీక్షల నియంత్రణాధికారి ప్రొ. వి.రాజగోపాల్, ఐడిసి సమన్వయకర్త యు.ఎస్. బాల్‌రాజ్, ప్రొ. శ్రీకాంత్ పబ్బ, ప్రొ. వై.శ్రీకాంత్, డా.డి.ప్రభాకరాచారి, డా. వై.నిరంజన్, డా. వై.అరుణ్, పి.సుమలత, టి.రాజు, అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- ఎమర్జెన్సీ ప్లాన్‌లో భాగంగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- ఆపత్కాలంలో బల్దియా టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్న కమిషనర్
- బల్దియా కమిషనర్‌తో కలిసి వరంగల్ నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్

**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు జలమయమైన వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చర్యలు చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నాలుగు మండలాలలైనా వరంగల్, సంగెం, ఖిలా వరంగల్, వర్ధన్నపేట లలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం జరిగిందని, అత్యధికంగా సంగెం మండలంలో 24 సెం.మీల వర్షపాతం, ఖిలా వరంగల్ మండలం లో 15 సెం.మీల వర్షపాతం నమోదు కావడం జరిగిందని, జలమయమైన లోతట్టు ప్రాంతాలైన సాయి గణేష్ కాలనీ, గాంధీ నగర్,డి కే నగర్, లెనిన్ నగర్, అగర్తల చెరువు ప్రాంతం, మైసయ్య నగర్, గిరి ప్రసాద్ కాలనీ, పద్మ నగర్, శాకారాశికుంట తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించడం జరిగిందని వర్షపు నీరు బయటకు వెళ్లే స్ట్రాం వాటర్ డ్రైన్ లు ఇరుకుగా ఉండడం వల్ల నీటి ప్రవాహంలో ఇబ్బందులు ఏర్పడు తున్నాయని అన్నారు. ఖిలావరంగల్ నుండి వరంగల్ వరకు జీడబ్ల్యూఎంసి తరపున అట్టి నాలా ను విస్తరించడానికి పనులు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంతాలలో ఎమర్జెన్సీ ప్లాన్ కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని మంగళవారం రాత్రి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజల కోసం ఆహారంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో పిల్లలను పాఠశాలకు పంపించవద్దని ముఖ్యంగా భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రాణహాని ఉంటుందని కావున పిల్లలను చెరువుల్లో చేపల వేటకు వెళ్లకుండా తల్లిదండ్రులు నియంత్రించాలని, విద్యుత్ సంబంధ వస్తువులను తాగకుండా ఉండాలని వర్షాలు కురిసే క్రమంలో ఎర్తింగ్ వచ్చే అవకాశం ఉంటుందని భారీగా నీరు నిలిచి ఉండే లోతట్టు ప్రాంతాలకు విద్యుత్తు నిలిపివేయడం జరిగిందని, ఒకరోజు పునరవస కేంద్రాలలో ఆవాసం పొందడం వల్ల కలిగే నష్టం ఏమీ లేదని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వారు అందజేసిన సాటిలైట్ ఇమేజ్ లో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని సమాచారం అందిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసి తరపున డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయని ప్రతి వార్డులో జవాన్ తో పాటు ప్రత్యేక మాన్ సూన్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అంతే కాకుండా ఇంజనీరింగ్ బృందాలు కూడా క్షేత్ర స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారని వర్షపు నీటిని వేగవంతంగా బయటకు పంపించడానికి కచ్చా కాలువల ద్వారా పంపించడం జరుగుతుందని, శాశ్వత పరిష్కారం కోసం నాలాను విస్తరించడంతో పాటు డ్రైన్ ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సమీప ప్రాంతాల్లో ఉన్న పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని ప్రస్తుతం 6 పునరావాస కేంద్రాలు ఎస్ఆర్ నగర్ లో శుభం గార్డెన్, గాంధీ నగర్, మైసయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో, డి కే నగర్ లో బీరన్నకుంట హై స్కూల్, గిరి ప్రసాద్ నగర్ లోని కమ్యూనిటీ హాల్, ఏంఎన్ నగర్ లోని మార్వాడీ హాల్ లో లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం ఆయా కేంద్రాలలో ప్రజలు ఆవాసం పొందుతున్నారని ఉదయం సుమారు 1300 మందికి అల్పాహారం అందజేయడం జరిగిందని లంచ్ తో పాటు డిన్నర్ కూడా అందజేస్తామని అన్నారు. ప్రజల అవసరాల కోసం వరంగల్, హన్మకొండ కలెక్టరేట్ లతో పాటు బల్దియా ప్రధాన కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ : 18004251980, మొబైల్ నంబర్: 9701999676 అందుబాటులోకి తెచ్చామని ప్రజలు ఈ నంబర్ లలో సంప్రదించాలని జీ డబ్ల్యు ఎం సి తరపున 2 డిఆర్ఎఫ్ బృందాలు 24/7 మూడు షిఫ్టులలో పనిచేస్తున్నాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డిఏం అండ్ హెచ్ఓ సాంబశివరావు, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి, డిఎఫ్ఓ శ్రీధర్ రెడ్డి, ఏంహెచ్ఓ డా.రాజేష్, ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, తహసీల్దార్ లు మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు మరియు ఆర్ ఐ లు, రెవెన్యూ, బల్దియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన చట్ట సవరణ చేయాలి

- మున్సిపాలిటీలో లేని నిబంధన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు?
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరూ పిల్లల నిబంధన విషయంలో చట్ట సవరణ చేయాలి స్థానిక సంస్థల ఎలక్షన్లలో స్థానిక సర్పంచి, ఎంపిటిసి ,జడ్పిటిసి అభ్యర్థులు ఎంతమంది పిల్లలు ఉన్న స్థానిక సంస్థలలో పోటీ చేయ డానికి అవకాశం కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. చట్ట సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అదే మున్సిపాలిటీలలో లేని నిబంధన స్థానిక సంస్థలలో ఎన్నికల్లో ఎందుకు అని దుయ్యబట్టారు, మున్సిపాలిటీలలో ఉన్న నిబంధనకు అనుకూలంగా స్థానిక సంస్థలు ఎలక్షన్లలో కూడా ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించే విధంగా కీలక నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల చట్ట సవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి ప్రజాప్రతినిధులు ఇద్దరు పిల్లలున్న వారే ఎన్నికల్లో పోటీ చేయుటకు అరులు అనే నిబంధనలను తొలగించే విధంగా ప్రయత్నాలు చేయాలి.స్థానిక సంస్థలలో పోటీచేయాలనే కోరికను అధిక సంతానం ఉండటం వల్ల చేయలేకపోతున్న వారు చాలా మంది ఉన్నారని, మున్సిపాలిటీలో కూడా ఇలాంటి నిబంధనలు ఉన్న 2019 మున్సిపాలిటీ చట్ట సవరణ తీసుకురావడం జరిగింది అదేవిధంగా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని పార్టీల నాయకులు పార్టీలకతీతంగా ఇద్దరు పిల్లల నిబంధనలను సవరణ చేసి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని కోరారు.

## సిసి రోడ్డుపై పశువులు ఎడ్లబండ్లు..పట్టించుకోని అధికారులు..!

- వర్షపునీరు పోకుండా సైడ్ కాలువను పూడ్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి
- బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్



**సంగెం, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** సిసి రోడ్డు ప్రక్కన ఉన్న సైడ్ కాలువను పూడ్చివేసి వర్షపు నీరు పోకుండా బండలు పెట్టి, రోడ్డుపై ఎడ్లు ఎడ్లబండి పెట్టిన వ్యక్తులపై చర్యలు తీసు కోవాలని మంగళవారం రోజున స్థానిక పంచాయితీ కార్యదర్శి సుంకరి శ్రావణికి బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. మండలంలోని తిమ్మాపురం గ్రామం ఆరవ వార్డు ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్డు పోసారు. సిసి రోడ్డు పోసిన వారం తర్వాత రోజు నుండి ఇప్పటి వరకు పశువులను ఎడ్లబండిని సిసి రోడ్డు పైన ఉండటం జరుగుతుంది. ఇది గమనించిన స్థానిక కార్యదర్శి సదరు వ్యక్తికి అవగాహన కన్పించడంతో పాటు రెండు ముడు సార్లు నోటీసులు ఇచ్చారు.పశువులను ఎడ్లబండ్లు రోడ్ల పై కడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించిన ఆ సదరు వ్యక్తి మాత్రం “ఎం చేసుకుంటారో చేసుకోండి”.. అని, నన్ను ఎవరైనా పశువులను ఎడ్లబండ్లు రోడ్డు మీద విడవవద్దు కట్టేయద్దు అని అడిగితే నానా బూతులు తిడుతూ..కట్టే పట్టుకొని బాటసారులను బెదిరిస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నా డని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యక్తికి గ్రామ పంచాయితీ కార్యదర్శి సిబ్బంది భయపడు తున్నారని వార్డు ప్రజలు గుసగుసలు వినిపిస్తుండం కోస మెరుపు..ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని సిసి రోడ్లపై పశువులు కట్టేయద్దని, ఎడ్లబండ్లను విడవవద్దని సైడ్ కాలువపై మట్టిని బండలను తొలగించి వర్షపు నీటిని పంపించాలని బాటసారులు వేడుకుంటున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూత్ అధ్యక్షుడు ఉడుత అనిల్ యాదవ్ ఆరవ వార్డుకు చెందిన ప్రజలు, తదితరులు ఉన్నారు.

## కరాటే పోటీలలో ప్రతిభ చూపిన గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు



**భీమదేవరపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** న్యూఢిల్లీ లోని తలకతోర ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో గట్ల నర్సింగా పూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు పాల్గొని కాంస్య పథకాలు సాధించినట్లు కరాటే అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ పాలకుర్తి పాపయ్య, హనుమకొండ జిల్లా రూరల్ సెక్రటరీ రవళి, ఇన్స్ట్రక్టర్ చంటిలు తెలిపారు. కరాటే జాతీయ పోటీల ఆర్గనైజర్ సికోకాయ్, కరాటే అసోసియేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ భరత్ శర్మ చేతుల మీదుగా విజేతలు పెండ్యాల హనీ, పీసర గ్రీష్మ, జనగాం శ్రీనిధిలు మెడల్స్, సర్టిఫికెట్‌లు అందుకున్నట్లు వారు తెలిపారు. జాతీయ పోటీలలో కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎ.భాగ్య లక్ష్మి, ఉపాధ్యాయలు ఎ.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాస్, ఎ.స్రవంతి, ఎం.విజయ్ కుమార్, బి.ఉమ, పి.లక్ష్మణ్, ఎం.నవీన్ కుమార్, వి.నాగరాజు, బి.కవితస్వర్ణ కుమారి, ఎన్.శ్రీనివాస్, వి.సంపత్ కుమార్, విజయ లక్ష్మి, లలిత, రాధిక, రూప, అనిత, సంధ్యారాణి, రాంబాబు మరియు విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

ఆలేరు, ఆగస్టు 12(ప్రజా జ్యోతి): ఈనెల 20 నుండి 22 వరకు మేడ్చల్, హైదరాబాదులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర



మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మహాసభల గోడపత్రికలను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఈ మహాసభలలో రాష్ట్ర ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు వంటి అంశాలపై రాష్ట్ర నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సభ్యురాలు మాటూరు జానమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు పోటు ప్రవీణ్, పార్టీ నాయకులు బొడ్డు ఆంజనేయులు, పిట్టల శ్రీదేవి, తుమ్మల నాగమణి, ఆలేటి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

వలిగొండ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)
వలిగొండలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 15 వేల విలువ గలిగిన క్రీడా దుస్తులను అభయ హాస్పిటల్



చైర్మన్ సుంకోజు చంద్రమౌళి మంగళవారం మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ ఇటువంటి దాతల సహకారం ప్రభుత్వ విద్యా రంగానికి ఎంతైనా అవసరమని,దీని వల్ల పేద ,మద్య తరగతి విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకుని భవిష్యత్తులో గొప్ప క్రీడా కారులుగా ఎదగడానికీ ఆస్కారం ఏర్పడుతుందని,మా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన దాతను యం.ఇ.ఓ అభినందించి ,కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి గందమల్ల స్వామి రాజ్, ఉపాధ్యాయులు పోలెపాక నాగేందర్,సైదారెడ్డి, శ్రీనివాస్,శివాజీ ,మల్లేశం, నవీన్ కుమార్, గులాం జిలానీ,లింగయ్య గార్లు తదితరులు పాల్గొన్నారు.

## డీజే యజమానుల బైండోవర్

మునగాల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):-
మునగాల మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో డీ జే లు నిర్వహిస్తున్నటువంటి డీజే యజమానులను పోలీస్ స్టేషన్కు పిలిపించి మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి డీజే ఓనర్స్ అందరికి ఇకనుంచి



మండలంలో వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మరియు పండగలు పెళ్లిళ్లు సమయాలలో ఎక్కడ కూడా డీజే సౌండ్లు పెట్టకుండా ఉండాలి అని మరియు డీజే లు పెట్టడం వల్ల వచ్చేటటువంటి అనర్థాలను అందరికీ వివరించి చెప్పడం జరిగింది. ఇకనుంచి ఎవరైనా డిజేలు పెట్టి, బైండోవర్ను ఉల్లంఘన చేస్తే వారు గవర్నమెంట్ కి ఐదు లక్షలు డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని చెప్పి మొత్తం 12 మందిని మునగాల తహసిల్దార్ ముందు ఐదు లక్షల పోచికత్తుకు బైండోవర్ చేయనైనది. అన్ని పొలిటికల్ పార్టీల ముఖ్య నాయకులకు మరియు ప్రజాప్రతినిధులకు పోలీస్ వారి తరఫున ముఖ్య విన్నపం ఏమనగా దయచేసి మీ మీ గ్రామాలలో డీ జే లు పెట్టకుండా వారికి చెప్పడంతో పాటు ఒకవేళ ఎక్కడైనా డీజేలు పెట్టినట్లయితే వారికి సపోర్టుగా రాకూడదని విన్నవించుకుంటున్నామనీ అన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):-
మునగాల మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఉండదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.



మండల పరిధిలో అక్రమ వ్యాపారాలు,గుడుంబా తయారీ,ఇసుక అక్రమ రవాణా,జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. చట్టం ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్ : ఎంఏ ఇక్బాల్

ఆలేరు, ఆగస్టు 12(ప్రజా జ్యోతి): కేంద్ర ఎన్నికల కమిషన్ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్ లు ఆరోపించారు. బీహార్‌లో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలను నిరసిస్తూ మంగళవారం ఆలేరు పట్టణంలో సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. %ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సంస్థగా ఉన్న భారత ఎన్నికల సంఘం, ఇప్పుడు కేంద్రంలోని అధికార పార్టీ బిజెపికి అనుబంధ సంఘంలా మారిపోయిందని విమర్శించారు. బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేసిన



చర్య దేశంలో రాజ్యాంగ సంస్థల నిర్వీర్యతకు సంకేతమని, ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదకరమని తెలిపారు. ఓట్ల తొలగింపుపై మాట్లాడుతూ 2025 జూలై 27న విడుదల చేసిన పత్రిక ప్రకటన ప్రకారం బీహార్ రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్లు ఓటర్లు ఉన్నారని ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, అయితే, ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) అనంతరం జాబితాలో ఇప్పుడు కేవలం 7.24 కోట్లు ఓటర్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. దీంతో 65.6 లక్షల ఓట్లు ఒక్కసారిగా ఎలా తొలగించారని ప్రశ్నించారు. అంత పెద్ద సంఖ్యలో ప్రజలు శాశ్వత వలస పోయారని నిర్ధారణకు ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో గందరగోళం ఏర్పడిందని, బీహార్‌లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇంటి నంబర్ లేకుండా 2.92 లక్షల ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి ఎన్నికల కమిషన్ తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నట్లు స్పష్టమని, బిజెపి అధికారంలోకి రావడానికి ఇది కావాలనే చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. దేశంలో ఎన్నికల కమిషన్ నిజాయితీపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయంలో సమగ్రమైన చర్యలు తీసుకొని ఎన్నికలు కమిషన్ ప్రతిష్టను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న నాయకులు
మోరిగాడి రమేష్, జూకంటి పోలు, సూదగాని సత్యరాజయ్య, వడ్డేమాను బాలరాజు, తాళ్లపల్లి గణేష్, పీక్క గణేష్, ఘనగాని మల్లేశం, కాసుల నరేష్, మద్దెల కుమార్, చౌడబోయిన యాదగిరి, గొడుగు దాసు, యాసారపు ప్రసాద్, ఎండి అఖిల్, గనగాని రాజు, బర్ల సిద్ధులు, ఎర్ర రాజు, రాచర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను గాలికి వదిలేసింది

**గుజ్జ గ్రామంలో 20 రోజులుగా తాగు నీటి సమస్యతో ప్రజల ఇబ్బంది**

**వీది దీపాలు, పారిశుద్ధ్యం పట్టించుకునే నాధుడే లేడు**

**మురుగునీరు దోమలతో రోగాల బారిన ప్రజలు**

**రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే చేపట్టాలి**

**గ్రామ కార్యదర్శి పట్టించుకోవడం లేదు**

**గుజ్జ గ్రామంలో ప్రతిపక్షాల నిరసన దీక్ష**

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి) :
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల ప్రజలను గాలికి వదిలేసిందని ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం పార్టీల నాయకులు విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో గత 20 రోజులుగా తాగు, వాడకం నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. గ్రామంలో పండగలు, పబ్బాలు జరుగుతున్నాయని, గత 20 రోజుల నుంచి నీటి సమస్య ఉందని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారిందని ఆరోపించారు. వర్షాకాలంలో మురుగునీటి సమస్యతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. కనీసం వీధి దీపాలు కూడా వేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని వ్యవసాయ బావుల వద్ద నుంచి తెచ్చుకుంటున్నామన్నారు. గ్రామంలో పెళ్లిళ్లు, పండగలు జరిగితే నానా తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తక్షణం స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎంపీఓ



విమర్శించారు. గ్రామంలో రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల పరిస్థితి నానాటికి పెరుగుతుందే తప్ప తరగడం లేదని ఆరోపించారు. అనేక సమస్యలతో గ్రామ ప్రజలు విసిగి వేసారి పోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందని పట్టించుకునే పరిస్థితుల్లో లేదని ధ్వజమెత్తారు. గుజ్జ గ్రామము నుంచి ఇతర చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. వర్షాకాలంలో మరింత పరిస్థితి దాపురించిందని కనీసం నడిచి వెళ్లి స్థితి కూడా లేకుండా పోయిందన్నారు. గ్రామం మొత్తం సమస్యల వలయంలో చిక్కుకున్నదని ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకోకపోతే గ్రామంలో ప్రజలు ఉండే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నీటిని నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి లింగస్వామి నిరసన దీక్ష చేస్తున్న వారి వద్దకు వచ్చి మంచినీటి సమస్యతో పాటు అన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిరసన దీక్ష ఒచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, బిజెపి మండల నాయకుడు కుకుడాల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైళా యాదవ రెడ్డి, నాయకులు రాచకొండ రాజు, వెలిజాల శ్రీను, ఏర్పుల సైదులు, ఏనుగుల చిరంజీవి, చాడ అంజయ్య, మల్లె నరేందర్ రెడ్డి, గుమ్మల్ల ప్రవీణ్, పగిళ్ల శ్రీకాంత్, శ్రీపతి నరసింహారెడ్డి, బొల్లం ఎల్లయ్య, చాడ నరసింహ, బంగారు వెంకటేష్, చాడా శ్రీశైలం, ఏర్పుల గాలయ్య, ఉప్పలపల్లి యాదయ్య, కుకుడాల ఆ, ఎన్న నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

### -ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు

అనంతగిరి,ఆగస్టు 12 ప్రజాజ్యోతి :
మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ డ్రస్సుల పంపిణి జరిగింది దీనిలో భాగంగా





గోండియాల గ్రామానికి చెందిన రిటైర్డ్ డిఏఓ చంచు గురవయ్య సుమారు 50 వేల రూపాయలు విలువగల వైట్ స్పోర్ట్స్ డ్రస్సులను పాఠశాలలో 120 మంది విద్యార్థులకు బహుకరించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల హెచ్ఎం తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుండాలని అన్నారు దాతల ప్రోత్సాహం వల్ల పాఠశాలలో అనేక భౌతిక వనరులు సమకూరాతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు తదుపరి ధాత గురవయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేసే ఈ సహాయము నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ గొట్టెముక్కల లత దాతల్ని శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, యల్లయ్య,లక్ష్మీనర్సయ్య, ఉపేందర్, విజయ్ కుమార్, రఫీ,వేణుగోపాల్,వెంకటరత్నం మరియు పి.డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ
ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):
మూసి నీటి ప్రవాహం వల్ల కేతేపల్లి





మండలం భీమారం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు. నీటిపారుదల శాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే ను తనిఖీ చేశారు. మూసి నుండి ఎక్కువ నీరు విడుదల చేసినా, లేదా ఎగువ ప్రాంతాలలో కురిసే వర్షం కారణంగా నీటి ప్రవాహం ఎక్కువైతే కాజ్ వే పై నుండి నీరు ప్రవహిస్తుందని, 20 వేల క్యూసెక్కులు మూసి నుండి వదిలినప్పుడు మాత్రమే సమస్య ఉత్పన్నం అవుతుందని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్, ఎస్ పి లు స్పందిస్తూ భీమారం లో లెవెల్ కాజ్ వే గుండా ప్రయాణం చేసే వారిని అవసరమైతే ముందుగానే అప్రమత్తం చేయాలని,భీమారం, కొప్పోలు నుండి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు అవసరమైతే కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
ఈకార్యక్రమంలో మూసి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .వెంకటరమణ, డిఇ చంద్రశేఖర్, జేఈలు కీర్తి,కేతేపల్లి డి ఇ వాణి, ఎంపిడిఓ శ్రీనివాస సాగర్, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## రైతు బీమా దరఖాస్తు గడువును పొడిగించాలి

**ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ**

చిట్యాల ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):



రైతు భీమా దరఖాస్తు గడువు ఈనెల 13 వరకు ముగుస్తుండట %శీ%తో అనేక మంది రైతులు నేటికీ పట్టాదారు పాసు బుక్కులు రాక వివిధ సాంకేతిక కారణాలతో దరఖాస్తులు చేసుకోలేకపోయారు. వెంటనే మరో 10 రోజులు రైతు బీమా దరఖాస్తు గడువును పొడగించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడే హరికృష్ణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ జన్మదినం వేడుకలు

చిట్యాల ఆగస్టు 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ జన్మదినం సందర్భంగా చిట్యాల లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, సూర్యాపేట జిల్లా మహిళా కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్, గిల కత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు, పోలేపల్లి వినయ్ కుమార్ గౌడ్, సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి, పంతంగి వెంకన్న గౌడ్ మండలాధ్యక్షులు, పొన్నం లక్ష్మయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుల, కాసుల



సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి, ఉయ్యాల మల్లేష%శీ% పట్టణ అధ్యక్షులు, రేగుల గడ్డ నరసింహ గౌడ్ చిట్యాల పట్టణ గౌడ సంఘం నాయకులు, మునుకుంట్ల శ్రీనివాసులు గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, మాధగోని రమేష్ గౌడ్, నకరికంటి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్రాజ్ గౌడ్ జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. అవసరమన్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న, కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీర్తిశేషులు బాలరాజు భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

# ఎన్ హెచ్ 16 రహదారి పర్యవేక్షించిన కలెక్టర్ సీపీ




**సిరికొండ ఆగస్టు 12( ప్రజా జ్యోతి)** ఎన్ హెచ్ 63 రహదారిని పర్యవేక్షించిన కలెక్టర్ సి పి.మొత్తం 26 బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత అధికారులతో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ ̄ స్పాట్గా గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్. ఈ మధ్య కాలంలో నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో, అట్టి రోడ్డు ప్రమాదల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల కోసం మంగళవారం నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎన్ హెచ్ 63 కమర్ పల్లి నుండి బోధన్ వరకు గల 77 కిలోమీటర్ల పరిధిలో గల రోడ్డు ను పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి ఎన్ ఐ సి శాఖ, పంచాయతీ శాఖ, మోటార్ వెహికిల్ శాఖ , 108 సర్వీస్ శాఖ మొదలగు శాఖ ల అధికారులతోసమన్వయంతో క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఈ పర్యవేక్షణ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐ.ఏ.ఎస్. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. పాల్గొన్నారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ దిగువ విధముగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వర్షం కారణంగా రోడ్డులో ఎక్కువగా గుంతలు ఏర్పడడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని వాటి మరమ్మత్తులు త్వరగా చేయాలని అన్నారు. ఎన్ హెచ్ 63 పరిదిలో ఉన్నటువంటి దుకాణాలు, అడ్వటైజ్మెంట్లు బోర్డ్స్, విగ్రహాలు వెనుకకు జరిపించాలని తెలిపారు. గ్రామాలలో పాదాచార్లు దాటుటకు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొన్నిచోట్ల జంక్షన్లు మూసి వేయడానికి బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మూల మలుపుల రోడ్డులో విశాలముగా కనపడే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆర్మూర్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదం సంఘటన దృశ్యాన్ని తిలకించడం జరిగింది. రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లను అవసరం గల చోట్ల ఏర్పాటు చేయాలన్నారు. అప్రోచింగ్ రోడ్ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. జాతీయ రహదారి ని కలిపేటటువంటి అన్ని రకాల రోడ్లకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్లె%శీ%కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని గ్రామాలలో గ్రామ ప్రజల నిర్ణయం మేరకు వారి సూచనలను కూడా తీసుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్ణయించి పోలీసులు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో ప్రజల కూడా సహకరించాలని తెలియజేశారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ పెర్కిట్ ఈ ఈ ఎ. మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల శ్రీ అజయ్ , ఆర్ టి ఏ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ఆర్ అండ్ బి ఏ ఈ సతీష్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది శ్రీ రామకృష్ణ, ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ , ఆర్మూర్ ఏసీపి వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఏసీపి శ్రీనివాస్, ఆర్ ఎ డి మేనేజర్ శ్రీ వర్మా, 108 ఈఎంఆర్ఐ సర్వీసెస్ రామలింగేశ్వర రెడ్డి, అర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజు , సిఐలు, ఎస్సైలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో కుంటలో దూకిన మహిళ.. కాపాడిన దేవునిపల్లి పోలీసులు

– తక్షణమే స్పందించి సాహసోపేతంగా రక్షించిన ఎస్ఐ భువనేశ్వర్, కానిస్టేబుల్ బాలకృష్ణ

– దేవునిపల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** సోమవారం మధ్యాహ్నం రాజీవ్ నగర్ కాలనీలో చోటుచేసుకున్న సంఘటనలో, దేవునిపల్లి పోలీసులు తమ ధైర్యం, చాకచక్యం, సేవా ధ్యేయంతో ఒక మహిళ ప్రాణాన్ని కాపాడి ఆదర్శంగా నిలిచారు. ˆటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనైన మహిళ, రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోని కుంటలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ సమయంలో అక్కడ ఉన్నవారు, చూసి కుంటలో ఎవరో దూకి మునుగుతున్నట్లు గమనించి, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే దేవునిపల్లి పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ఐ భువనేశ్వర్, మరియు కానిస్టేబుల్ బాలకృష్ణ, సంఘటన స్థలానికి చేరుకొని, నీటిలో అపస్మారక స్తితిలో ఉన్న మహిళను బయటకు తీసి ప్రాథమిక చికిత్సలో భాగంగా కడుపులోని నీటిని బయటకు తీయడం ద్వారా ఆమె ప్రాణాలను రక్షించి, భద్రంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక మహిళ ప్రాణాలను సాహసోపేత చర్యల ద్వారా కాపాడిన ఎస్ఐ భువనేశ్వర్, కానిస్టేబుల్ బాలకృష్ణ ను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, క్యాష్ రివార్డ్ తో ప్రత్యేకంగా అభినందించారు.

# పాకిస్తాన్ ఉగ్ర దేశం అని మరోసారి రుజువైంది"

– విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రోజు విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో ఉన్నా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారతదేశాన్ని ఉద్దేశించి అణు బెదిరింపులు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "భారత్పై అణు బాంబుల దాడి చేస్తామని ప్రకటించడం పాకిస్తాన్ యొక్క రూపం ఇతర దేశాలు అర్థం చేసుకోవాలన్నారు ఉగ్రవాద దేశంగా స్పష్టమైన నిదర్శనం. ఈ వ్యాఖ్యలతో ఆ దేశం అసలు ముఖచిత్రం ప్రపంచానికి మరోసారి బహిర్గతమైంది," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ను అంతర్జాతీయంగా ఉగ్రవాద దేశంగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వినయ్ కుమార్ ప్రపంచ దేశాలను డిమాండ్ చేశారు. ఇటువంటి బెదిరింపులకు భారతదేశం భయపడేది లేదని, ప్రతిస్పందించాల్సి వస్తే పాకిస్తాన్ను నేలమట్టం చేసే శక్తి భారత్కు ఉందని ఆయన హెచ్చరించారు. "భారత యువత దేశ భద్రత కోసం ఏ సమయంలోనైనా పోరాటానికి సిద్ధంగా ఉంది అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్,దినేష్, మధు, గోపాల్, నవీన్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ అభివృద్ధి కోసం నిధులు కావాలి

– ముఖ్యమంత్రిని కోరిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ని ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గఅభివృద్ధి కోసం ఆర్అండ్ బి రోడ్లకు,పంచయత్ రాజ్ రోడ్లకు,ఆర్మూర్ పట్టణ అభివృద్ధి కి ఎస్ డి ఎఫ్ నిధులుకేటాయించాలని కోరారు అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి కి తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో అన్ని స్థానాలను గెలుచుకునే లాగా కార్యకర్తలతో పాటు నేను పనిచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినయ్ రెడ్డి తెలిపారు.

# అటవీ శాఖ అధికారి పై దాడి.. ఒకరి అరెస్ట్

**కమ్మర్ పల్లి ఆగస్టు 12,ప్రజా జ్యోతి.** అటవీ శాఖ అధికారి జీపు పై బ్లేడ్ ట్రాక్టర్ తో దాడి చేసిన అబ్దుల్ జూబెర్ ను రిమాండ్ కి పంపినట్లు యస్ ఐ అనిల్ రెడ్డి తెలిపారు.. వివరాలు ఇలా వున్నాయి గత 10న రాత్రి అమీర్ నగర్ ఫారెస్ట్ బీట్ లో అటవీ భూమినీ అక్రమంగా చదును చేస్తున్నారని సమాచారం రావడం తో అటవీ సిబ్బంది అక్కడికి వచ్చారని తెలుసుకున్న, జుబేర్ అనే వ్యక్తి అటవీ సిబ్బంది నుండి తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో వారి ప్రభుత్వ జీపును అతని బ్లేడ్ ట్రాక్టర్ తో పలు సార్లు ఢీ కొట్టి అక్కడి నుండి జుబేర్ పారిపోగా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పవన్ కుమార్ పిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి , జుబేర్ని అరెస్ట్ చేసి, ట్రాక్టర్ సీజ్ చేసి రిమాండ్ కి తరలించి నట్లు తెలిపారు.

# గాంధీ గంజి ఆవరణంలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** తెలంగాణ అడ్డా కామారెడ్డి జిల్లా కామారెడ్డి జిల్లాలోని గాంధీ గాంధీ ఆవరణంలోని డీసీఎం అసోసియేషన్ వారు 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ చైతన్య రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఏఎస్పి మాట్లాడుతూ నేరాలను నియంత్రణ చేయడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. ఇందులో డీసీఎం యూనియన్ ప్రెసిడెంట్ సెక్రెటరీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బాధితురాలికి ఎల్ఓసీ అందజేత



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి భార్య స్వరూప అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం తెలుపగా వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి విట్టల్ రెడ్డి భార్య స్వరూప కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విట్టల్ రెడ్డి కుటుంబసభ్యులు కృత్ఞతలు తెలియజేశారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి: మండల ఏఈఓ శ్రీకాంత్



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్,** మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ 11, ఆగస్టు ఇందల్వాయి మండలానికి సంబంధించిన కొత్త పట్టా పాస్బుక్ రైతులతోపాటు ఇంతవరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు మాత్రమే జూన్ 5వ తేదీ వరకు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రైతులకు సూచించారు వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ కొత్తగా పట్ట పాసుబుక్ వచ్చిన రైతులు మాత్రమే రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు ఈ దరఖాస్తుకు కావలసిన పత్రం (1)దరఖాస్తు ఫామ్ (2) రైతు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ (3)మండల %బామ్లితీజూస్త్రశీఅవ% తో డిజిటల్ సంతకం చేసిన డిఎస్ పేపర్ తో పాటు (4) ఆధార్ కార్డు (5) నామ్ ని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు వేదికలో ఉన్న వ్యవసాయ అధికారులకు దరఖాస్తు సమర్పించాల్సిందిగా రైతులను కోరారు 14 ఆగస్టు 1966, నుండి,14,ఆగస్టు,2007 జూన్ (5) తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ బుక్స్ ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఏఈఓ శ్రీకాంత్ తెలిపారు మధ్యలో జన్మించిన రైతులు మాత్రమే ఈ రైతు బీమా పథకానికి అర్హులని తెలిపారు ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు రైతులు మాత్రమే రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఏఈఓలు ప్రకాష్ గౌడ్ ఏఈ పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ గుర్తింపు

సీపీ సాయి చైతన్య



**కమ్మర్పల్లి ఆగస్టు 12, ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు ఏరియాలో నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలలో అధిక రోడ్డు ప్రమాదాలు చోటుచేస్కోవడం తో బ్లాక్ స్పాట్స్ను గుర్తించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్మూర్, ఏసీబీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,సీఐ భీంగల్, పొనంసత్యనారాయణ ఆర్ఎన్బీ, ఎన్హెచ్ఐ, ఆర్టీఏ, పంచాయతీ అధికారులు ఉన్నారు. ప్రమాదాలు జరిగిన ప్రాంతాల వివరాలను సమగ్రంగా సమీక్షించాయి. ప్రమాదాల మూల కారణాలను విశ్లేషించి, మళ్లీ ఇటువంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలు తీసుకోవాలని సీపీ సాయి చైతన్య సూచించారు. ముఖ్యంగా రహదారి భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయడం, సూచిక బోర్డులు ఏర్పాటు, రోడ్ మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి భీంగల్ ఎస్సై సందీప్. ఆయా శాఖ అధికారులు తదితరులు ఉన్నారు..

# నిజామాబాద్ జిల్లా బేస్ బాల్ మహిళల ప్రబుల్స్ ఎంపిక




**డిచ్పల్లి ఆగస్టు 12.(ప్రజాజ్యోతి)** డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి బేస్ బాల్ మహిళల సెలక్షన్ ప్రబుల్స్ ఎంపిక నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ఈ క్రీడాకారిణిలకు మూడు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి స్కూల్ ప్రిన్సిపల్ నళినీ మేడం గారు క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 16 నుండి 18 వరకు అదిలాబాద్ జిల్లాలో ఐపి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని జిల్లాకు మరియు స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆల్ ద బెస్ట్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరీ వినోద్ సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సప్న జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత మరియు సాఫ్ట్బాల్ కోచ్ మౌనిక స్కూల్ పీఈటీలు జ్యోష్ణ నర్మద మరియు సీనియర్ క్రీడ కారినీలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం మండల స్థాయి ఐకెపీ సమావేశం




**కమ్మర్ పల్లి ఆగస్టు12,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి ఐకెపి మహిళ భవనంలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు, భాగంగా ఎంపీడీవో రాజా శ్రీనివాస్, మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల మహా గ్రౌండ్ వేళలో, 44 మంది లబ్ధిదారులు 13 నాటికి తమ ఇండ్ల ప్రాంగణాల్లో ముగ్గులు పోసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో మండల స్థాయి ఐకెపి-డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు, లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, మార్గదర్శకాలు అందించారు. మహిళా సంఘ ప్రతినిధులు, అందరికీ ఇళ్లు అందిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సూచించారు. అలాగే,అందరి భాగస్వామ్యంతో, ఈ ఇందిరమ్మ పథకం ఇండ్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమ్మర్పల్లి మండల ఐకెపి డ్వాక్రా మహిళలకు కోరారు,ఈ కార్యక్రమంలో ఐకెపి డ్వాక్రా సంఘ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు కావాలని పిడిని కలిసిన మాజీ ఎంపీపీ



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్,** ఇందల్వాయి మండల కేంద్రంలోని గ్రూపుల నాయక్ తండ లో బైపాస్ రోడ్డు కావాలని ఈరోజు పిడిని కలవడం జరిగింది. ఎంపీపీ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో రూపులా నాయక్ తండ దేవి తండా ఎత్తుతాండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నేషనల్ హైవే పిడి గారికి కామారెడ్డి లో కలిసి సర్వీసు రోడ్ వేయుటకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో శ్రీ జగదంబ మాత సేవలాల్ మహారాజ్ దేవాలయానికి రావడానికి సర్వీస్ రోడ్ లెక్క ప్రమాదాలు జరుగుతుందని అలాగే ఎత్తుతాండ వాళ్లకు కూడా సర్వీస్ రోడ్ లేక ఇందల్వాయి వెళ్లడానికి ప్రమాదాలు జరుగుతుంది కావున జిల్లా సదర్ నాయక్ రాజు నాయక్ గారితో కలిసి ఎంపీపీ గారు పిడి గారిని కలవడం జరిగింది నేషనల్ హైవే పిడి గారు కూడా సానుకూలంగా స్పందించి వెంటనే అక్కడ వచ్చి పరిశీలించి సహకారాలు అందిస్తానని వీలైన త్వరగా ఈ ప్రమాదాలు జరగకుండా సారీస్ రోడ్డు చేయుటకు నేను కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దానికి మూడు తండాల పెద్దమనుషులు మి శివరాం మహారాజ్ పిడికి ధన్యవాదాలు తెలియజేశారు

# బీజేపీ జిల్లా అధ్యక్షుడుని కలిసిన కొండూరు గౌడ సంఘము సభ్యులు



**సిరికొండ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు, దినేష్ పటేల్ కులాచారిని కలిశారు. గ్రామం లో నిర్మించతలపెట్టిన రేణుక మాత తల్లి ఆలయం కు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని ఆయనకు గౌడ సంఘము ప్రతినిధులు కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, నర్స గౌడ్, తొర్లికొండ శంకర్ గౌడ్, కాషా గౌడ్, ఆనంద్ గౌడ్, గంగాధర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, సాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు





**తొగుట ఆగస్టు 12( ప్రజా జ్యోతి) :** రైతులకు ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత వెంటాడుతుంది. యూరియా బస్తాలు దొరకక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరానికి ఒక బస్తా యూరియా చొప్పున రైతులకు ప్రభుత్వం అందిస్తుంది. పంటకు సరిపడే యూరియా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ అందిస్తున్న యూరియా కోసం రైతుల నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడం వల్ల పత్తి వరి పంటలకు యూరియా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు యూరియా కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రమైన తొగుటలో ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద రైతులు భారీ సంఖ్యలో యూరియా కోసం బారులు తీరారు. ఓ వైపు ముసురు మరోవైపు యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరడం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు పడిగాడుపులు కాశారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సరిపడే యూరియాను అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

– గజ్వేల్ ఏసీపీ నర్సింహులు – పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తలంబ్రాల పంపిణి





**గజ్వేల్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి** భద్రాచల కల్యాణనికి గోటి తలంబ్రాలు అందించి కల్యాణ అనంతరం రామకోటి సంస్థకు ముత్యాల తలంబ్రాలు భద్రాచల దేవస్థానం అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఏసీపీ నర్సింలు గారికి తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఏసీపీ నర్సింలు గారి చేతుల మీదుగా అక్కడున్న పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తలంబ్రాల పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు గారు మాట్లాడుతూ భద్రాచల తలంబ్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. లక్షల మంది భక్తులకు ఉచితంగా తలంబ్రాలు పంపిణి చేయడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు. మేము భద్రాచలం వెళ్ళలేకున్న భద్రాచల తలంబ్రాలు మాకు అందడం మా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# బాజపా ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగ"





**బెజ్జంకి ఆగష్టు 12 ప్రజా జ్యోతి:** ఆగష్టు 15 దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగ" ప్రచారంలో భాగంగా బెజ్జంకి బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను నీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి, అలంకరించడం జరిగింది. అనంతరం రాంసాగర్ గ్రామానికి చెందిన మాజీ సైనికుడు మెంగని మల్లేశం, రైతు భూపతిరావు లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తమ ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం ప్రారంభించిన హర్ ఘర్ తిరంగ ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు దొమ్మట రాములు, కొత్తపేట రామచంద్రం, సంగ రవి, సాన వేణు, బుర్ర కిషన్, వడ్లూరి శ్రీనివాస్, ఒగ్గు కనకయ్య, శ్రీనివాస్, రావుల రాజిరెడ్డి, నేతి మహేష్, పోతుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా దరఖాస్తులకు రేపే చివరి రోజు

– మండల వ్యవసాయ అధికారి నరేష్



**రాయపోల్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి.** రైతు బీమా దరఖాస్తులు బుధవారం చివరి రోజు కావడం వలన కొత్త పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో దరఖాస్తుల పరిశీలనను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని.కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ ఆగస్టు 13వ తేదీ లోపు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. 2025 జూన్ 5వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తులకు అర్హులని అయినా పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి గాను రైతు బీమా నమోదు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చేపట్టారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవాలిఇంతకుముందే రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. అలాగే ఇంతకు ముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోవాలంటే రైతులు ఆగస్టు 12వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని తెలిపారు. ధరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆదార్ కార్డు జిరాక్స్, ఫట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, నామిని ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు స్వయంగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్. రజిత. కవిత. స్వర్ణలత రైతులు పాల్గొన్నారు...

# రైతు వేదిక వద్దకు రైతులు వెళ్లాలంటే నరకయాతన

– వర్షానికి చిత్తడైన రోడ్డు – రైతు వేదిక వద్దకు పోవాలంటే ఇబ్బంది – వర్షాలకు రోడంతా బురద మయం – పట్టించుకోని అధికారులు



**రాయపోల్ ఆగస్టు 12 ప్రజా జ్యోతి.** చిన్నపాటి వర్షానికి రోడ్డంతా చిత్తడి కావడంతో రైతు వేదిక కార్యాలయానికి వెళ్లాలంటేనే రైతులు జంకుతున్నారు. సరైన రోడ్డు మార్గం లేకపోవడం వలన రైతులు నిత్యం బురదలో నడుచుకుంటూ వెళుతున్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రైతు వేదిక కార్యాలయం నిర్మించారు. అయితే దానికి అనుగుణంగా రోడ్డు మార్గం లేకపోవడంతో వర్షాలు కురిస్తే కార్యాలయానికి వెళ్లాలంటే రైతులు. అధికారులు భయపడుతున్నారు. కాలుజారి ఎప్పుడు కింద పడతామో తెలియని పరిస్థితి నెలకొందని పలు గ్రామాల రైతులు. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అసలే ఇరుకైన రోడ్డు ఆపై వర్షాలకు రోడంతా బురద మయం కావడంతో కార్యాలయానికి వచ్చే రైతులు వాపోతున్నారు. ఇదేమి రోడ్డు అంటూ మరమ్మతు చేసేవారు కరువైపోయారా అంటూ పలు గ్రామా రైతులు పేర్కొంటున్నారు. రాయపోల్ రైతు వేదిక కార్యాలయానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు వస్తు పోతుంటారు. సరైన రోడ్డు మార్గం లేక నాన్న అవస్థలు పడుతూ కార్యాలయానికి వెళ్తున్నారు. కార్యాలయం వచ్చి అధికారులు సైతం ఇబ్బందులు పడుతూ లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రైతు వేదిక కార్యాలయం వరకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలు గ్రామాలు రైతులు పేర్కొంటున్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు కలెక్టర్ కితాబు

– అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం

– నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం

– ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల సమూల నిర్మూలనకు శ్రీకారం చుట్టాలి

– పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి

– నిజాంపేట మండలంలో సుడిగాలి పర్యటన – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ నిజాంపేట్ (ప్రజాజ్యోతి) 12 ఆగస్టు :** ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం. అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పశు వైద్యశాలను ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలన్నీ పరిశీలించి నిజాంపేట మండల అభివృద్ధిపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాల వసతులు, అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులని కొనియాడారు. గణితంలో నిష్ణాతులుగా ఉన్నారని చెప్పారు. సామర్థ్యాలు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం, ఎత్తు బరువు వివరాలు తెలుసుకుంటూ అంగన్వాడి పిల్లలు నాణ్యమైన పౌష్టిగా హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నిజాంపేట మండలం ఆదర్శంగా నిలుస్తుందని జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకుంటే ప్రభుత్వం వెంటనే బిల్లులు జమ చేయడం జరుగుతుంది తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు ప్లేసు లేక ఎవరైతే సెలెక్ట్ కాకపోవడం వల్ల ఎల్ టు లిస్టు ద్వారా ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపడతామన్నారు. సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యశాల అందాలని వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సమయపాలనగా విధులకు హాజరుకావాలని సూచించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రాజిరెడ్డి, వైద్యాధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శ



**బెజ్జంకి ఆగష్టు 12 ప్రజా జ్యోతి :** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కిస రాజిరెడ్డి గత కొద్ది రోజుల క్రితం కాలు జారి కింద పడడంతో ఎడమ చేతికి గాయం అయింది. అలాగే బోనగిరి దుర్గయ్య కు కాలుకు శస్త్రచికిత్స జరగగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మంగళవారం రోజున వారిని పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు ముక్కిస తిరుపతి రెడ్డి, చింతలపల్లి సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, పాక్స్ డైరెక్టర్ కరివేద సరోజన దేవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు పల్లె రాజు, పాకాల కృష్ణకర్ రెడ్డి, ముక్కిస అంజిరెడ్డి, లింగాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**బెజ్జంకి ఆగష్టు 12 ప్రజా జ్యోతి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘము ఏఐఎస్ఎఫ్ అని, విద్యార్థి ఉద్యమాల రథసారథి ఏఐఎస్ఎఫ్ అని, 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వ విద్యాల్యంలో నాడు శ్వేత అరుణ పథకాన్ని ఎగురవేశారని గుర్తు చేశారు. ఆవిర్భావ వేడుకలో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, రాజు, రమేష్, సాయి, నాగరాజు, మహేష్, ప్రవళిక, రమ్య, మమత, నాగలక్ష్మి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్, చరణ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతులకు అవగాహనా

– సద్వినియోగం చేసుకోవాలి




**కొల్చారం (ప్రజాజ్యోతి)** లీఫ్స్ సంస్థ ఆధ్వర్యములో సునీల్ అడ్వకేట్ భూసమస్యల పైన రైతులకు చట్టాల పైన అవగాహనా కల్పించుటకు బుధవారం కొల్చారం రానున్నారని ఇట్టి సమావేశం మండల కేంద్రం కొల్చారం లోని రైతు వేదిక లో ఏర్పాటు చేయడమైనదని తహసీల్దార్ శ్రీనివాస్ చారి ప్రకటన లో తెలిపారు. కావున మండల రైతులు ఇట్టి అవకాశామును సద్వినియోగం చేసుకొనవల సినదిగా అయన కోరారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

– విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి శ్యామ్




**చిన్నశంకరంపేట( ప్రజా జ్యోతి)** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్దమ్మతల్లి కుంకుమార్చన లో పాల్గొనేందుకు మంగళవారం చిన్నశంకరంపేట నుండి విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు వెళుతుండగా, అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన నాయకులు స్థానిక విలేకర్ల తో మాట్లాడుతూ, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు పేర్కొన్నారు. ఈ చర్యను బిజెపి అనుబంధ సంఘాల నాయకులు ఖండించారు. అరెస్ట్ అయినా వారిలో విశ్వహిందూ జిల్లా కార్యదర్శి శ్యామ్, కార్యవర్గ సభ్యులు బాగాగోని సురేష్ గౌడ్, నరేందర్ రెడ్డిలు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కొల్చారం (ప్రజాజ్యోతి)** ఆపద సమయంలో ఆదుకొనేదే సీఎం రిలీఫ్ ఫండ్ అని బిఆర్ ఎస్ యువ నాయకుడు దొడ్ల ఆంజనేయులు అన్నారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామం లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా 60 వేల చెక్కు మరియు రేషన్ కార్డులను భాదితుడు బ్యాగరి మంజుల భర్త ధనరాజ్ కుమారుని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో ఆరే రవీందర్, బంధముల మల్లయ్య.. సిద్ధప్ప.. దత్తురావు.. పాండరీ.. మధు.. శ్రీశైలం.. భాగయ్య.. రామకృష్ణయ్య పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం మరియు బోనాల జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 12(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డు చంద్ర శేఖర్ రెడ్డి నగర్ శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం మరియు బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాస బోనాల జాతర మరియు కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు కోల వేరేశం, వేణు గౌడ్, ఆకుల అశోక్, బాలకృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్ గౌడ్, శ్రీనివాస్, రాము, జలంధర్, రాజ్ కుమార్, మునిసిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పనిచెయ్యడమే నా లక్ష్యం కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజు వారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉన్న డివిజన్స్, మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పనులు, నూతన పనుల మంజూరు కొరకు ఇంచార్జి మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్ళి వెంటనే స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను అందరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జిల్లా మెడికల్ అధికారులు ఆకస్మిక తనిఖీల వాళ్ళ ఆర్ ఎంపి, పిఎంపి డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని సంబంధిత జిల్లా మెడికల్ అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎబియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల స్ప్రింగ్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎబియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మ్యూజిక్ స్కూల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువా కప్పి బోకే ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మ్యూజిక్ స్కూల్ ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాయకం అని అన్నారు.ఇలాంటి మ్యూజిక్ స్కూల్స్ మరిన్ని బ్రాంచ్ లుగా ప్రారంభించుకోవాలని అందుకు కష్టమర్లకు అన్ని సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జరీన్, ఐలేష్ యాదవ్, మ్యూజిక్ స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

**తాడిపోయిన రామస్వామి**





**శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీహెచ్ఈఎల్‌లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి సమితివారు 2000వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12నాడు ఒక ప్రత్యేక నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు,అంతకు మించి స్థానిక యువత చర్యలు'ఉ అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం యువతకు సంబంధించిన సమస్యలు, విద్యా, ఉపాధి, శిక్షణ, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగంతో సహా వివిధ రంగాలలో యువత ప్రాధాన్యతను గురించి తెలియజెప్పటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.యువశక్తితోనే ఏ దేశ ప్రగతియైన ఆధారపడి ఉంటుంది. యువత అంటే ఎనర్జీ, ట్రిగ్గర్ నొక్కిన తరువాత దూసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉండే బుల్లెట్ లాంటి వారే యువత అని అన్నారు.వాళ్ల అలోచనలు మెరుపు వేగం,చేతలలో చురుకుదనం,తలచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వాళ్ళ స్వంతం.నేటి యువతను బట్టి రేపటి భవిష్యత్తు ఉంటుంది. యువత బాధ్యతతో మెలగాలి.తమ కుటుంబాలను, సమాజాన్ని, దేశాన్ని కాపాడాలి. ఈనాడు సమాజంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో క్రొత్త, క్రొత్త సాంకేతికత వచ్చింది. ఆ సాంకేతికతలను అందిపుచ్చుకొని విద్యా, ఉపాధి రంగాలలో పురోభివృద్ధి సాధించాలంటే ఏకాగ్రత, పట్టుదల, కృషి ఎంతైనా అవసరం.నేటి యువతలో అవి లోపించినాయి.ప్రపంచంలో యువశక్తి అధికంగా ఉన్న దేశాలు ఇండియా,చైనా, ఇండోనేషియా,యూ.ఎస్. ఏ., పాకిస్థాన్, నైజీరియా,బ్రెజిల్, బంగ్లాదేశ్. భారతదేశం కూడా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే అత్యధిక యువశక్తి ఉన్న భారతదేశంలో ప్రభుత్వాలు ఒక దశ, దిశ నిర్దేశించి యువశక్తిని వినియోగించుకోవాలి.యువత విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అభ్యసించడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండట,శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా,ధ్యానం, ఆధ్యాత్మికతను అలవరచుకోవడం పౌష్టికాహారం తీసుకొని యువత అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెందినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రావు, ప్రభాకర్, నర్సింహులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు రేషన్ బియ్యం పంపిణీ





**మార్కెట్ కమిటీ చైర్మన్, తహశీల్దార్, ఎంపీడీవో**

**బషీరాబాద్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** ఎడతెరిపి లేకుండా సోమవారం రోజు కురిసిన భారీ వర్షం బషీరాబాద్ మండలం జీవన్గిఎస్సీ కాలనీలో సుమారు 13 కుటుంబాల ఇళ్లలోకి వర్షపు నీరు చేరి నిత్యవసర వస్తువులు నాని పోవడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకొని ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి, బషీరాబాద్ తాహశీల్దార్ షాహిద బేగం, ఎంపీడీవో తిరుమలస్వామి, ఆర్ ఐనాగార్జునరెడ్డి, మంగళవారం రోజు ఎస్సీ కాలనీలో వరద నీరు వచ్చిన ఇళ్లలో చూసి ఒక కుటుంబానికి10 కిలోలు చొప్పున రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. వరద నీరు వెళ్లడానికి కల్వర్ దగ్గర కంపచెట్లు పెరిగి ఉన్న వాటిని జెసిబితో దగ్గరుండి కంపచెట్లను తీయించిన ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి. ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు జీవన్గి ఎస్సీ కాలనీలో వరద నీరు రావడంతో చాలా ఇబ్బందిగా ఏర్పడింది, ఇట్టి విషయాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆ కుటుంబాలకు రేషన్ పంపిణీ, వారు ఇల్లు నిర్మించుకుంటే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేద్దామని అన్నారని తెలపడం జరిగింది, వరద నీరు వెళ్లడానికి సైడ్ డ్రైన్స్ కూడా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ సాహిద బేగం మాట్లాడుతూ నిన్న కురిసిన వర్షం భారీ వర్షం ఇళ్లలోకి నీరు చేరడంతో నిత్యవసర సరుకులన్నీ నీటిలో మునిగిపోయినయ్ కాబట్టి ఈ ఒక్కొక్క కుటుంబానికి 10 కిలోల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది, వీరికి ప్రభుత్వం నుండి కూడా ఆర్థిక సాయం వచ్చేటట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ ప్రభాకర్, సెక్రెటరీ ప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, సంగారెడ్డి, కందనెల్లి వెంకట్ రెడ్డి, మల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాములు, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, బాలకృష్ణ, భీమప్ప, రాజు, మహేష్, నాగప్ప, కాశప్పా, ఉల్లప్ప, మునియప్ప, రాజ్ కుమార్, జగ్గయ్య, రామప్ప, రామప్ప,శేఖర్ నర్సమ్మ, నాగమ్మ, భీమమ్మ నాగమ్మ, మైసమ్మ, వీరప్ప, హనుమంతు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కాంటాక్ట్ కార్మికులు నేటి నుండి విధుల్లోకి మరో మూడు వారాల గడువులో అందరికీ న్యాయం చేస్తా

**- విధుల్లోకి తీసుకోవాల్సిందేనంటూ కాంట్రాక్టర్‌కు సూచించిన డి.ఎస్.పి**

**- కార్మికులకు మద్దతుగా నిలిచిన మాజీ ఎంపీటీసీ రాజకుమార్ - మాజీ ఎంపీపీ శరణు బసప్ప**





**తాండూర్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ శివారులో కొనసాగుతున్న సిసిఐ సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను ఈనెల ఒకటి నుండి విధులకు రాకుండా అడ్డుకున్నా రంటూ కార్మికులు కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. దీంతో జోక్యం చేసుకున్నా పోలీసులు కార్మికులకు న్యాయం చేసేందుకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదిరించే విధంగా ఏర్పాటు చేయడంతో మంగళవారం రోజు డిఎస్పీ కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపిటిసి రాజకుమార్ మాజీ ఎంపీపీ శరణు బసప్ప, సిసిఐ కంపెనీ కాంట్రాక్టర్ కమల్ పాండే కుమారుడు బేబు రాజ్ పండే సమక్షంలో కార్మిక నాయకులతో డిఎస్పి బాలకృష్ణ రెడ్డి సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి విధుల్లోకి రాకుండా నిలిపివేసిన అందరూ కార్మికులను కూడా విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కరణ్ కోట్ గ్రామానికి చెందిన స్థానిక నాయకులు శరణు బసప్ప, రాజకుమార్ మాట్లాడుతూ 67 మంది కార్మికులను యధావిధిగా బుధవారం నుండి విధుల్లోకి తీసు కుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే మరో 20 మంది కార్మికులను కూడ కంపెనీలో విధులు నిర్వహించినట్లు ఆధారాలు పరిశీలించి పనిలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, సీసీఐ కార్మిక సంఘం అధ్యక్షుడు దస్తప్ప, భరత్ కిషోర్,తుపాకుల అనిల్ కుమార్, మోహన్, తహేర్ పాషా, కాశి,తదితరులు ఉన్నారు.

## పాశమొల్ల వెంకటప్పకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ డిగ్రీ-విద్యా, క్రీడా రంగాల్లో విశిష్ట సేవలు






**బషీరాబాద్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం తెలంగాణ సరిహద్దులో ఉన్న ఎక్మాయి గ్రామానికి చెందిన పాశమొల్ల వెంకటప్ప ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ డిగ్రీ పొందారు. ప్రొఫెసర్ కె.దీప్లా మార్గదర్శకత్వంలో, "ఉస్మానియా యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ క్రీడాకారుల శారీరక ఫిట్‌నెస్ మరియు శారీరక శాస్త్ర లక్షణాలపై ఎంపిక చేసిన శిక్షణా విధానాల ప్రభావం" అనే అంశంపై విజయవంతంగా పరిశోధన పూర్తిచేశారు. విద్యలో నాణ్యతను నిరూపిస్తూ, అఖిల భారత స్థాయిలో 2020లో నిర్వహించిన యుజిసి - ఎన్ఈటి పరీక్షలో అరత సాధించారు. తన పరిశోధనల ప్రాచుర్యం కోసం, భారత ప్రభుత్వం తరఫున ప్రసాదించే యుజిసి ఫెలోషిప్‌కు కూడా ఎంపికయ్యారు. ఇది దేశవ్యాప్తంగా ప్రతిభావంతు లైన పరిశోధకులకు మాత్రమే లభించే గౌరవప్రదమైన స్కాలర్‌షిప్. క్రీడారంగంలోనూ వెంకటప్ప అద్భుతమైన దశలను చాటి చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించగా, సీనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో కాంస్య పతకం సాధించారు. పదిపైగా పరిశోధనా వ్యాసాలు ప్రచురించిన ఆయన, రెండు పుస్తకాలు జాతీయ స్థాయిలో రచించారు. తల్లిదండ్రులు స్వర్గీయ సాయప్ప, వెంకటమ్మలు మరణించగా,ఆయన అన్నయ్య పాశమొల్ల శామప్ప చిన్ననాటి నుంచే విద్యాభ్యాసంలో పూర్తి సహకారం అందించి, నడిపించారు. ఈ సహాయం తోనే వెంకటప్ప గ్రామీణ నేపథ్యం నుంచీ ఉన్నత విద్యారంగంలో ముందడుగు వేశారు. జడ్.పి.హెచ్.ఎస్ ఎక్మాయి 10వ తరగతి, నిజాం కాలేజీలో డిగ్రీ, అనంతరం కాకతీయ యూనివర్సిటీలోబి పెడ్, ఉస్మానియా యూనివర్సి టీలో ఎంపీఈడి మరియు పీహెచ్డీ పూర్తి చేశారు.ఈ సందర్భంగా పలమూరు మాజీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యాభ్యాస విభాగ డీన్ ప్రొఫెసర్ ఎల్.బీ. లక్ష్మీకాంత్ రాథోడ్ హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ యుసిపిఈ ప్రిన్సిపాల్ బోస్ ఛైర్మన్ ప్రొఫెసర్ బీ.సునీల్ కుమార్ ప్రొఫెసర్ కే దీప్ల ఐయుటి బిఓసి,ఇతర బోధనేతర సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంకటప్పకి అభినందనలు తెలియజేశారు. అదేవిదంగా ఈ నెల 19న జరగబోయే ఉస్మానియా యూనివర్సిటీ కన్వకేషన్ లో గవర్నర్ ఇస్రో మాజీ చైర్మన్ వైస్ ఛాన్సెలర్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా అందుకోబోతున్నారు. డా.వెంకటప్ప జీవితం విద్యార్థులకు, గ్రామీణ యువతకు ప్రేరణగా నిలుస్తోంది.

## హైదరాబాద్ నుండి ఢిల్లీకి ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు 50 సార్లు తిరుగుతూ కాలయాపన చేస్తున్నా రేవంత్ సర్కర్

**మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి**



**ధారూర్ ఆగస్ట్ 12(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ నుండి ఢిల్లీకి ఢిల్లీ నుండి హైదరాబాద్ కు 50 సార్లు తిరుగుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నా రేవంత్ సర్కర్ అని మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు ధారూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,ఆధ్వర్యంలో మండల పరిధిలోని గట్టెపల్లి ఎంపీటీసీ పరిధిలోని గట్టెపల్లి రాంపూర్ తాండ,రుద్రారం గ్రామాల సమావేశం గట్టెపల్లి గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించరు.ఈ సందర్భంగా మండల పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ....గత 20 నెలల క్రితం అబద్ధపు హామీలతో 6 గ్యారెంటీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారంటీ కార్డు.రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇవ్వలేదు.రైతు భరోసా 15000 రైతులను మోసం చేశారని కౌలు రైతులను ఆదుకుంటామని మాట ఇచ్చి మోసం చేశారు.భూమి లేని వారిని ఆదుకుంటామని మాట ఇచ్చి మోసం చేశారని వృద్ధులకు 4000 పింఛన్ ఇ స్తానని మోసం ప్రతి మహిళకు 2500 ఇస్తానని మోసం నిరుద్యోగులకు 4000 ఇస్తానని మోసం సంవత్సరంలోపు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వకుండా మోసం సంవత్సరంలోపు 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని మోసం బతుకమ్మ పండుగకు పట్టు చీరలు ఇస్తారని ఇవ్వకుండా మహిళలను మోసం విద్య భరోసా కార్డు ఐదు లక్షలు ఇస్తారని ఇవ్వకుండా విద్యార్థులను మోసం దళిత బంధువు కేసీఆర్ 10 లక్షల ఇస్తుండు నేను 12 లక్షలు ఇస్తానని దళితులను మోసం డీఎస్సీ 25000 వేస్తానని 11,000 వేసి తప్పించుకున్నారు.6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలకు ఆశ చూపించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి గద్దెనెక్కి కూర్చొని.కొన్ని రోజులు మూసి నది సుందరికరణ అని కొన్ని రోజులు లకచర్ల ఫార్మ కంపిని భూముల సేకరణ అని కొన్ని రోజులు కాళేశ్వరం కుంగిపోయింది అని కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటూ కొన్ని రోజులు బీసీ రిజెర్వేషన్ లు అంటూ కొన్ని రోజులు తెలుగు తల్లి విగ్రహం మార్చాలని కొన్ని రోజులు హైడ్రా అని హైడ్రామ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచన విధానాన్ని పక్కదోవ పట్టిస్తూ హైదరాబాద్ నుండి ఢిల్లీకి ఢిల్లీ నుండి హైదరాబాద్ కు 50 సార్లు తిరుగుతూ సమయన్ని గడుపుతూ కాలయాపన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మైమరచిన రేవంత్ సర్కర్.అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సంతోష్ కుమార్,రాములు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,రైతు అధ్యక్షులు సీత గారి లక్ష్మయ్య,సీనియర్ నాయకులు చంద్రమౌళి,మాజీ కోఆప్షన్ ఆఫీస్,మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం



**కోడంగల్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొడంగల్ మరియు కళాశాల హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగంల సంయుక్త ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యురాలు డా. కె. అమృత హాజరై నులిపురుగుల వ్యాప్తి, వ్యాధి కారకత, నివారణ మరియు నిర్మూలన పద్ధతుల గూర్చి అవగాహన కల్పించారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారు 6 నెలల కొకసారి ఈ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ.ఏ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, హెల్త్ క్లబ్ కోర్డినేటర్ యం. హరిప్రియ, జంతుశాస్త్ర విభాగ అధ్యక్షులు రమేష్, గోవిందాచారి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ డే

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్సై సత్యనారాయణ**



**కొడంగల్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో యాంటీ ర్యాగింగ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.ఐ. శ్రీ సత్యనారాయణ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1997 ర్యాగింగ్ చట్టం సెక్షన్ 4 ప్రకారం ర్యాగింగ్ వల్ల ఆరు సంవత్సరాలపైబడి జైలు శిక్ష పడిన ఏ విద్యార్థి కూడా ఇతర విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనరులని, ఇతరుల్ని మానసికంగా లేదా శారీరకంగా, మాటలతో లేదా భౌతికంగా, కులం లేదా మతం పేరుతో దూషించడం లేదా భాధ పెట్టడం, బాడీ షేమింగ్ వంటివి నేరమన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక అసాంఘిక అకృత్యమని, దాని జోలికి ఎవరు వెళ్ళవద్దని, మానవులంతా సమానమని, కళాశాలలో గల విద్యార్థులు స్నేహ భావంతో మెలిగి కుటుంబ సభ్యుల వలె కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలొ వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, ఐ.క్యూ. ఏ.సి కోఆర్డినేటర్ టి.రాంబాబు కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

**- విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్**




**పరిగి, ఆగష్టు 12 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా సమస్యలపై అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లోని గ్రామల ప్రజలు లిఖితపూర్వకంగా తమ గ్రామాల విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు అందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి, రైతులు అలాగే ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

## పూర్తికాని చెక్ డాం పనులు

**- వర్షపు నీటిలో మునిగిన రైతుల పంటలు**

**- అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**



**యాలాల్ ఆగస్టు 12 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలోని బెన్నూరు గ్రామ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన చెక్ డాం పనులు పూర్తి కాకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో చెక్ డాం నిర్మాణం కోసం వేసిన ఆనకట్టకు వర్షపు నీళ్ళు నిలిచిపోయాయి దీంతో 78 సర్వే నెంబర్ లోని పంటలు సాగు చేసిన వర్షపు నీటిలో మునిగిపోవడం వలన భారీగా రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది భారీగా నిలిచిన నీరు నిలవడంతో వేసిన పత్తి కంది తదితర పంటలు నీట మునిగిపోయాయి ఈ విషయంపై ముందస్తుగా సంబంధిత అధికారులకు రైతులు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం వలన నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పైపులు నిర్మాణం చేస్తే వర్షపు నీరు పైపుల ద్వారా వెళ్లిపోయే విధంగా చేస్తే పంటలు పంటలకు ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు ఈ పైపులు వేయకపోవడం వల్లనే నీరు భారీ అక్కడ నిలవడం జరిగిందని దీంతో పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్పందించి చెక్ డాం పనులను వెంటనే చేపట్టి పైపులను వేసి రైతులకు ఇబ్బంది లేకుండా రైతులకు నీరు నిలవకుండా చేస్తే రైతులకు ఏమి ఇబ్బంది లేకుండా చేస్తే అవకాశం ఉందని పంటలు ఏమి ఇబ్బంది లేకుండా చేస్తే రైతులకు పంటలు రక్షించుకునే అవకాశం ఉందని తెలిపారు.



## 3లక్షల30 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్

జగిత్యాల టౌన్,ఆగస్టు 12,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ నూకపల్లి డబల్ బెడ్ రూం కాలాని రోడ్ నెంబర్18 చెందిన షేక్ సలీం కొడుకు రెహాన్ నరాల సంబంధిత



వ్యాధితో భాదపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండగా విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమారు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 3లక్షల 30వేల ఎల్ఓసి ని రెహాన్ కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి సలీం కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## యూరియా కోసం రైతుల మధ్య తోపులాట

ఇల్లందకుంట,ఆగస్టు12 ( ప్రజాజ్యోతి ):

యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కి 450 యూరియా బస్తాలు వచ్చాయి. 10 గ్రామాల రైతులు ఒకేసారి



రావడంతో తోపులాట ఏర్పడింది.. దీంతో రైతుల మధ్య గొడవలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న ఇల్లందకుంట పోలీసుల రాకతో పంపిణీని నిలిపివేశారు. పోలీసులు సొసైటీ కార్యదర్శి పర్కాల శ్రీనివాస్, సిబ్బంది మహేష్ తో మాట్లాడి యూరియా పంపిణీని నిలిపివేసి బుధవారం ఉదయం పోలీసుల సమక్షంలో పంపిణీ చేయాలని తెలిపారు. రైతులకు సర్దిచెప్పి ఇంటికి పంపారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులకి యూరియా కొరత లేదని సరిపడా స్టాక్ ఎప్పటికప్పుడు వస్తుందని తెలిపారు. రైతులు ప్రస్తుతం అవసరం లేకున్నా యూరియా బస్తాలను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం ద్వారానే యూరియా కొరతగా ఏర్పడుతుందని అన్నారు. అతిగా యూరియా పంట పొలాలకు చల్లడం ద్వారా భవిష్యత్తులో ఆహారం కోసం పంటలను వాడడం ద్వారా క్యాన్సర్ వ్యాధి బారిన పడే అవకాశం ఉందని అన్నారు. రైతులు యూరియాను తగ్గించి ఇతర ఎరువులని పంట పొలాలకు చల్లుతూ ప్రకృతి సిద్ధమైన వ్యవసాయం వైపు రైతులు మొగ్గ చూపాలని సూచించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

**పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం:**
**సీనియర్ నాయకులు మందాటి తిరుపతి**

తంగళ్ళపల్లి, ఆగస్టు 12:( ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాందాటి తిరుపతి యాదవ్



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద,బడుగు,బలహీన ప్రజల పార్టీ అన్నారు,గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేసి అండగా నిలవడం జరిగిందన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల ఫస్ట్ విడత బిల్లుల ఒక లక్ష రూపాయలు అకౌంట్లో జమకాబడినందుకు, రేషన్ కార్డులు మంజూరు కి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బూత్ అధ్యక్షుడు గాదం తిరుపతి,నక్క సురేష్,మందాటి దేవయ్య, గుండి శ్రీనివాస్,గుండ వేని మహేష్,నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన ప్రతిరూపం, కొబ్బరికాయ వెనుక సనాతన ధర్మ రహస్యం

- **ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**
- **అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం**
- **ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం**
- **ఐపిజిఎ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత**

జగిత్యాల, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి:
సనాతన ధర్మంలో దేవునికి సమర్పించే ప్రతి వస్తువుకు ఒక లోతైన ఆధ్యాత్మిక అర్థం ఉంటుందని మనము తెలుసుకోవాలి. ఈ సందర్భంలో కొబ్బరికాయకు ఎంతో ప్రాముఖ్యత వుంది. కొబ్బరికాయను మనిషి శరీరానికి పవిత్రమైన ప్రతిరూపంగా భావిస్తారు. దాని పైన ఉండే తొక్క మన చర్మానికి సమానంగా ఉంటుంది. లోపల ఉండే పీచు మన మాంసానికి, గట్టిగా ఉండే చెక్కు ఎముకలకు, తెల్లని గుజ్జు ధాతువులకు, లోపల ఉండే నీరు ప్రాణాధారానికి ప్రత్యక్ష ప్రతీకలుగా పరిగణించబడతాయి. కొబ్బరికాయపై ఉన్న మూడు కన్నులు 'ఇడ', 'పింగళ', 'సుషుమ్న' అనే మనిషి శరీరంలోని ప్రధాన నాడుల సూచికలు. అలాగే కొబ్బరికాయపై ఉండే జుట్టు అఖండమైన జ్ఞానానికి, అహంకారానికి ప్రతీకగా పరిగణించబడుతుంది. అందువలన జుట్టు లేని లేదా పలకలేని కొబ్బరికాయను దేవునికి సమర్పించడం శాస్త్రప్రకారం శుభకార్యం కాదని సనాతన ఆచారాలు తెలియజేస్తున్నాయి. పురాణాల ప్రకారం, త్రిపురాసుర సంహారానికి బయలుదేరే ముందు పరమశివుడు గణపతిని పూజించి, తన తేజస్సు ప్రతిరూపంగా మూడు కన్నులు, జుట్టుతో కూడిన కొబ్బరికాయను సృష్టించి నివేదనగా సమర్పించాడని చెబుతారు. అప్పుడు నుండి కొబ్బరికాయ పవిత్రమైన నైవేద్యంగా భావింపబడింది. భక్తి మార్గంలోని తొమ్మిది విధానాల్లో చివరిది 'ఆత్మ నివేదనం' అని చెప్పబడింది, అంటే భగవంతునికి తన శరీరం, మనసు, ఆత్మ అన్నీ సమర్పించడం. పూజలో కొబ్బరికాయను విరిచి దేవుని ముందు ఉంచడం ఈ ఆత్మ నివేదనకు సాక్షాత్కారంగా



భావించాలి. ఇది "నా శరీరం, నా ప్రాణం, నా అహంకారం అంతా నీకే సమర్పణ" అని మన హృదయం ద్వారా భగవంతునికి తెలియజేసే ఒక పవిత్ర సంకేతం. కాబట్టి పూజలో వాడే కొబ్బరికాయ తప్పనిసరిగా మూడు కన్నులు, జుట్టుతో కూడినదిగా ఉండాలి. ఇది కేవలం ఒక ఆచారం మాత్రమే కాకుండా సనాతన ధర్మంలోని లోతైన ఆధ్యాత్మిక సత్యాన్ని గుర్తు చేసే పవిత్ర సంకేతం. ఈ అర్థాన్ని గ్రహించి ఆచరించినప్పుడు మన పూజలు మరింత భావపూర్వకంగా, ఆత్మీయంగా మారతాయి. పిలకలేని కొబ్బరికాయ ఎందుకు వాడకూడదు? జుట్టు అఖండ జ్ఞానం మరియు అహంకారానికి ప్రతీక. పిలక లేకపోవడం అంటే సమర్పణలో లోపం కలిగినట్టు భావిస్తారు. పరమశివుడు గణపతికి సమర్పించిన కొబ్బరికాయ మూడు కన్నులు, జుట్టుతో కూడినదే. పిలకలేని కొబ్బరికాయను నైవేద్యంగా వాడటం సంప్రదాయానికి విరుద్ధం. ఇది ఆధ్యాత్మిక భావపూర్వకతను తగ్గిస్తుంది.
సనాతన ధర్మ సంప్రదాయాల్లో ఈ విధంగా ప్రతి ఆచారానికి లోతైన కారణం ఉండడం మన అందరి ఆత్మాభివృద్ధికి మార్గదర్శకమవుతుంది. అందువల్ల యువత కూడా ఈ అర్థాలను గ్రహించి సంప్రదాయాల పాటింపులో భాగస్వామ్యంగా ఉండాలి.

# కనిపించవా . .కావాలనే వదిలేశారా?

**జగిత్యాలలో రక్షణలేని విద్యుత్ నియంత్రికపై చట్టపరమైన బాధ్యతలతో కూడిన ప్రజల ప్రాణాల ముప్పు.**

జగిత్యాల టౌన్,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డుపై ప్రధాన రహదారి పక్కనే ఉన్న విద్యుత్



నియంత్రికకు రక్షణా కవచం లేకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందలాది మంది, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు ఈ రహదారిపైనే ప్రయాణిస్తున్నారు. వర్షాకాలంలో నేల తడిగా ఉండటం, నీటి నిల్వలు ఏర్పడటం, విద్యుత్ లీకేజీ ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి. ఇది ఎక్కడో దూరప్రాంతం కాదు, జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుటే ఉండటం అధికారులు ప్రజా భద్రత పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం.ఇలాంటి పరిస్థితుల్లో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరునికి "జీవన హక్కు" "భద్రతా హక్కు" ఉంది. అలాగే విద్యుత్ చట్టం 2003 (ఎలక్ట్రిసిటీ యాక్ట్, 2003) సెక్షన్ 53, 161 ప్రకారం విద్యుత్ సరఫరా మరియు పరికరాల భద్రతను నిర్ధారించడం సరఫరా సంస్థ సంబంధిత అధికారుల చట్టపరమైన బాధ్యత. ఈ నియమాలను పాటించకపోవడం భారత శిక్షాస్మృతి (బిఎన్స్) లోని నిర్లక్ష్యంతో మరణానికి కారణమయ్యే సెక్షన్ల కింద శిక్షార్హమైన నేరం అవుతుంది. భారత హక్కుల పరిరక్షణ చట్టం (ప్రొటెక్షన్ అఫ్ హ్యూమన్ రైట్స్ యాక్ట్)



ప్రకారం కూడా ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించడం మానవ హక్కుల ఉల్లంఘన.ఇప్పటికే రాష్ట్రంలో ఇలాంటి నిర్లక్ష్యం అనేక ప్రాణాలను బలిగొంది.2025 జూన్ 4న మహబూబ్‌నగర్ జిల్లా జాద్చెర్లలో రక్షణ లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను తాకి 10 ఏళ్ల బాలుడు మరణించగా, తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ టీ జీ – ట్రాన్స్కో ని బాధ్యుడిగా నిలిపి ₹5 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. 2025 ఏప్రిల్ 12న సంగారెడ్డి జిల్లాలో వర్షంలో కరెంట్ పోయిన వైర్‌పై అడుగుపెట్టడంతో రైతు రామవత్ రమేష్ మృతి చెందాడు. 2025 మే 1న కరీంనగర్ జిల్లాలో బీటెక్ విద్యార్థి చెట్టు కొమ్మలు కత్తిరిస్తుండగా పక్కనే ఉన్న లైవ్ వైర్‌ను తాకి మరణించాడు. 2025 జూలై 11న సంగారెడ్డి జిల్లాలోని కవలంపేట్ గ్రామంలోని మద్రసాలో లైవ్ వైర్ పడడంతో 14 మంది విద్యార్థులు ప్రమాదంలో పడినా అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పింది.ఈ సంఘటనలు ఇంకా మర్చిపోకముందే, జగిత్యాలలో ప్రజలు ప్రతిరోజూ ప్రయాణించే రహదారిపక్కనే రక్షణలేని విద్యుత్ నియంత్రిక ఉంచడం ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెడుతోంది. విద్యుత్ చట్టం 2003, బి ఎన్ స్, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన కింద ఈ నిర్లక్ష్యం చట్టరీత్యా శిక్షార్హమైనది. ప్రాణాలు పోయాకే చర్యలు తీసుకునే పాత విధానాన్ని మానుకుని, సంబంధిత అధికారులు వెంటనే రక్షణా కవచం అమర్చడం, భద్రతా ప్రమాణాలను అమలు చేయడం, ప్రజా భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టడం అత్యవసరం. ప్రజల ప్రాణాలను కాపాడడం కేవలం నైతిక బాధ్యత మాత్రమే కాదు, చట్టపరమైన విధి కూడా అని అధికారులు గుర్తుంచుకోవాలి.

## మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి)
ఆగస్టు 12: మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం ఎస్సై సంధ్య అన్నారు. మంగళవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు వదల రా సోదర వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎస్సై జి. సంధ్య హాజరైమాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ ల



హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, ఒక్సో చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ . జి. మోహన్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డి-అడిక్షన్ ఇంచార్జ్ కిరణ్ , సిబ్బంది, ఐసిపిఎస్ శ్రీనివాస్, సతీష్ సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల విషయంలో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్రాప్‌లో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం**
**బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి**

చొప్పదండి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):
రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యేసుంకెరవిశంకర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు కేసీఆర్ నేతృత్వంలో తమ పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతుందని స్పష్టంచేశారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం చేస్తున్నదని, గ్రహించిన కేసీఆర్ తమిళనాడులోఅమలవుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసేందుకు, బీసీ నాయకులను అక్కడికి పంపించిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలను ఆకట్టుకునేందుకు, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతంరిజర్వేషన్లుకల్పిస్తామని, బీసీలకు ప్రత్యేకంగా సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని,ఐదేండ్లలో రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించి బీసీల బతుకుల్లో వెలుగులు నింపుతామని హామీ



ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కాలని చూస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతున్నదో ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీకి అర్థం కావడంలేదని, కాంగ్రెస్ అధిష్ఠానం కూడా రేవంత్‌రెడ్డి ట్రాప్‌లో పడినట్టు స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే 9వ షెడ్యూల్లో చేర్చడమే ఏకైక మార్గమని చెప్పారు.42 శాతం రిజర్వేషన్ల డిమాండ్‌ను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ నుంచే పోరాటాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.ఈ నెల 14న కరీంనగర్‌లో జరిగే బీసీ సభ వర్షాల వల్ల వాయిదా పడినా త్వరలోనే మళ్లీ తేదీ ప్రకటిస్తామని తెలిపారు.
రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగానే బీసీ ఉద్యమాన్ని చేపట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నదని తెలిపారు.

## దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

- **ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**
- **విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

చొప్పదండి, ఆగస్టు 12(ప్రజా జ్యోతి):

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చొప్పదండి మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనేమొట్టమొదటి విద్యార్థిసంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదనీ తెలిపారు.కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమేనన్నారు.నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని పోరాడుతున్న సంస్థ తమదని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు,ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండాఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, మండలనాయకులు ఆశిష్, దినేష్, ప్రణయ్, సాయి కుమార్ పాల్గొన్నారు.



## ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి).

పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఎగ్జిబిషన్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్ అంతా కలియతిరిగినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడప్పుడు మానసిక ఉల్లాసానికి అవసరమని, ప్రశాంతత కోసం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, తోట సుజలరాణి, కంటే నాగలక్ష్మి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, యూనిస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సింగరేణిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అధికారులు.

సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి).
సత్తుపల్లి సింగరేణి అధికారుల సంఘం పిలుపుమేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సీ.ఎం.ఓ.ఏ.ఐ కొత్తగూడెం ఏరియా జాయింట్ సెక్రటరీ ఆలుగోలు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో



సింగరేణి అధికారుల వేతనాల్లో భాగమైన,పిఆర్పి చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, సింగరేణి అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ మంగళవారం విధులకు హాజరయ్యారు. సింగరేణిలో అధికారుల పలు సమస్యలు ముఖ్యంగా ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జెస్, ఐఐటి ,ఐఐఎం ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపు దీర్ఘకాలిక పదోన్నతులు ఇతర సమస్యలు పరిష్కరించాలని,సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో అధికారులు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీ.ఎం.ఓ.ఏ.ఐ నాయకులు, సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

పినపాక, ఆగష్టు 12(ప్రజాజ్యోతి):
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం



పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను అడిగి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ దుర్గాభవాని, మధులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. హాస్పిటల్ కు కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

ఇల్లందు, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి:
రాష్ట్రంలోని అన్ని వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న 59 లబ్ధిదారులకు రూ. 19 లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో మరెన్నో హామీలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో అన్ని వర్గాలకు అండగా ఉంటున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మడుగు సాంబ మూర్తి, భోళ్ల సూర్యం, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, నాయకులు తాటి భిక్షం, మూతి కృష్ణ, ప్రసన్న కూమార్, పాయం కృష్ణ ప్రసాద్, ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, దండుగుల శివ, కల్తి పద్మ, పాయం స్వాతి, సుదర్శన్ కోరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

చర్ల, ఆగష్టు 12:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలోని త్రికూట దేవాలయంలో మంగళవారం శ్రావణమాసం శ్రావణ మంగళవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ఉదయం గణపతి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా 108 బిందెలతో అమ్మవారికి అభిషేకం చేయడం జరిగినది అనంతరం అమ్మవారికి పంచామృతాలతో వివిధ పండ్ల రసములతో అమ్మవారికి అభిషేకాన్ని నిర్వహించారు. సాయంత్రం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 108 కేజీల పసుపు 108 కేజీల కుంకుమతో ప్రత్యేక అర్చనను పవళింపు సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాన్ని కనులారా తిలకించి అమ్మవారి కరుణాకటాక్షాలు పొందారు.
ఈ కార్యక్రమంలో త్రికూట దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## విద్యుత్ సమస్యను పరిష్కరించండి

### పంచాయితీ ఈఓకి వినతిపత్రం అందజేత.

చర్ల, ఆగష్టు 12:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో మంగళవారం విజయ కాలనీ పై గుంపులో సిపిఎం పార్టీ బృందం పర్యటించింది. ఈ పర్యటన సందర్భంగా అనేక సమస్యలను అక్కడ ప్రజలు బృందానికి విన్నవించుకున్నారు. వాటిలో ప్రధానంగా త్రాగునీరు, విద్యుత్ సమస్యలుగా అందరూ సిపిఎం పార్టీ బృందానికి తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ విజయకాలనీలో త్రాగునీరు , విద్యుత్ సమస్యలు ఉన్నాయని విజయ కాలనీలో నాలుగు కరెంటు పోల్స్ ని అధికారులు ఏర్పాటు చేసినట్లయితే 30 కుటుంబాలు విద్యుత్ ని వినియోగించుకుంటారని అలాగే త్రాగునీటి సమస్య కూడా ఉన్నదని అన్నారు. ఈ సందర్భగా చర్ల గ్రామపంచాయతీ ఈవో సురేష్ కి సిపిఎం బృందం త్రాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన గ్రామపంచాయతీ ఈవో సురేష్ త్రాగునీటి సమస్యని త్వరలోనే పరిష్కరిస్తానని అలాగే విద్యుత్ సమస్యను కూడా పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని వారికి



చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల కమిటీ మెంబర్ పామర్రు బాలాజీ, వరదల వరలక్ష్మి, ఉడుగుల షారోని, శ్యామల పార్వతి, శైలజ ,నల్లగట్ల మూర్తి,ముర్రం రామ్మూర్తి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గున్నారు.

# ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

**విద్యార్థులు చిన్నతనం నుండే తమ భవిష్యత్ పై ఉత్తమ ప్రణాళికలు వేసుకోవాలి... ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**చదువుపై ఆసక్తి పెంచేందుకు, విద్యార్థులకు ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే జారే**

**విద్యార్థులు చిన్నతనం నుండే టెక్నాలజీని అందుపుచ్చుకోవాలి... పి రాహుల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**

అశ్వారావుపేట, ఆగస్టు 12, ప్రజాజ్యోతి:
విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాన్ని సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో, ఉత్తమ ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందడుగు వేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. "నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత"లో భాగంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇన్స్పైర్ %డ% ఇగ్నైట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తో కలిసి విజయవంతంగా నిర్వహించారు.
హైదరాబాద్ కు చెందిన లక్ష్మారెడ్డి సహకారంతో మోటివేషన్ స్పీకర్స్ జైపాల్, రంజిత్, సుధాకర్, రామ్, శ్రావణ్, అయ్యప్ప, సురేంద్ర ,నవీన్, ఖాసీం, నియోజకవర్గ కేంద్రంలోని ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల, అటెండర్స్ కాలనీలో ఏజిహెచ్ఎస్ బాలికల పాఠశాల, మద్దికొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు లక్ష్య సాధన, భవిష్యత్తు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తితో తమ భవిష్యత్తుకు ఉత్తమ బాటలు వేసుకోవాలని, అందుకు ప్రభుత్వం తరఫున వ్యక్తిగతంగాను పూర్తిగా సహకరిస్తానన్నారు. విద్యా అనేది పాఠ్యపుస్తకాల వరకే పరిమితం కాదని ఎప్పటికప్పుడు అధునాతనమైన టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉన్నత శిఖరాలను చేరాలన్నారు.

విద్యార్థులు చిన్నతనం నుండే టెక్నాలజీని అందుకు ఉంచుకోవాలి.. బి రాహుల్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి





కార్పొరేట్ పాఠశాలలోని విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, కార్పొరేట్ విద్యార్థులకు అందుతున్న అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు కూడా అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించిన ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బృందం

అన్నపురెడ్డిపల్లి ,ఆగష్టు 12, ప్రజా జ్యోతి:

అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపులో దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి సాధారణ వ్యాధులకు చికిత్స అందించారు. చిన్న చిన్న వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. జ్వరం ఉన్నవారి నుండి రక్త నమూనాలు సేకరించి, తగిన మందులు అందజేశారు.
పెంట్లం ఆశా కార్యకర్తలను ఇద్దరు, ఇద్దరు చొప్పున బృందాలుగా ఏర్పరచి, గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించారు. పైరత్రం మందు పిచికారి చేసి, దోమల పెరుగుదలను అరికట్టే చర్యలు చేపట్టారు.
ప్రియాంక వైద్యాధికారి సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విద్య బోధించారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి జ్వరాలు వస్తాయని, ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలను తొలగించాలని సూచించారు. డ్రై డే పాటించాలని, డెంగ్యూ దోమలు పెరిగే అవకాశం ఉన్న కొబ్బరి బొండాలు, టైర్లు,



పగిలిన గాజు పెంకులు, కుండ పెంకులు, కూలర్లు, పూల కుండీలు, పాలిథిన్ కవర్లు, రోళ్లు, ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు, బకెట్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని హెచ్చరించారు.
మధుమేహం, రక్తపోటు ఉన్నవారు ప్రతినెల మందులు వాడాలని, చెకప్‌లు చేయించుకోవాలని, రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు ఎర్రగుంట ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణ కాన్పులు ఉచితంగా జరుగుతాయని, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి మంగళవారం మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని, మహిళలందరూ పాల్గొనాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రియాంక వైద్యాధికారి, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశరావు, ఎం.ఎల్.హెచ్.పి. లావణ్య, ఆరోగ్య సహాయకుడు కోటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త పొన్నారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య కుసుమాలకు చేయూతగా ఆశా స్వచ్ఛంద సంస్థ..ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి ఆగస్టు12(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా గ్రంథాలయానికి పుస్తకాలు మంగళవారం ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున శ్రీ బండి పార్థసారది రెడ్డి గ్రంథాలయంకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్



ప్రభుత్వ హయాంలో డిఎస్సి, పోలీస్ కానిస్టేబుల్, సివిల్ సర్వీసెస్,విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకాలలో అందజేశామని అన్నారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు ఈ పుస్తకాలను వినియోగించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నోటిఫికేషన్ తో జీవితాన్ని స్థిరపరచుకోవాలని, ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఇంకా గ్రంథాలయానికి ఉపయోగపడే బుక్స్, విద్యార్థులకు కావలసినవి ఏమి కావాలన్నా ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలలో స్థిరపడాలి అన్నదే మా ధ్యేయం అన్నారు. ఈ విధంగా గ్రంథాలయానికి పుస్తకాలు అందజేయడం పట్ల విద్యార్థిని,విద్యార్థులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు గాదె చెన్నారావు, శివవేణు,కమల్ పాషా,జక్కుల ప్రభాకర్ లు ఉన్నారు.

## కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

తల్లాడ, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్):
కాంగ్రెస్ పార్టీ నేత, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ (వెంకటేశ్వర్లు) జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ కు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ





నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి స్వయంగా వెంకట్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, స్వీటు తినిపించారు.
ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెంకట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫోన్, సోషల్ మీడియా, ప్రత్యక్షంగా, పరోక్షంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీరిచ్చిన స్ఫూర్తితో రాజకీయంగా ముందుకు సాగుతానని, మీ ఆదరాభిమానాలకు అనుగుణంగా నడుచుకుంటూ పనిచేస్తానని పేర్కొన్నారు. అతి త్వరలోనే ప్రజల ముందుకు వచ్చి కార్యక్రమాలు యధావిధిగా చేపడుతానని వెంకట్ తెలిపారు.

## కుటుంబసభ్యుల నడుము బిషఫ్ సుదర్శనం జన్మదిన వేడుకలు..

తల్లాడ, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి న్యూస్):

తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం జన్మదిన వేడుకలను మంగళవారం కుటుంబ సభ్యులనడుమ జరుపుకున్నారు. ఆయన 66వ



జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన సతీమణితో పాటు టీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిషప్ సుదర్శనం మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దేవుని దయవల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నిరీక్షణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో శస్త్ర చికిత్స విజయవంతం

- అర్షమొలాల కోసం వెళ్లి ఆపద లోకి
- ఇన్ఫెక్షన్ సోకి ఇబ్బందులతో ఐకాన్ ఆసుపత్రికి
- అత్యవసర శస్త్ర చికిత్స చేసి డిశ్చార్జ్

నర్సంపేట/ప్రజాజ్యోతి

మండలములోని మత్తోజీపేట గ్రామానికి బత్తుల నవీన్ కు అర్ష మొలలు కాగా ములుగులో ఉన్న ఓ వైద్యున్ని సంప్రదించి చికిత్స




తీసుకుంటారు. ఆ చికిత్స విఫలం కావడం మూలంగా మలద్వారం చుట్టు పక్కల మరియు వరిబీజాలు ఇన్ఫెక్షన్ సోకి వాపు రావడం అది కాస్త కుడి వైపు పొట్ట కండరాల వరకు సోకి ప్రాణ పాయ స్థితికి చేరాడు. పరిస్థితి ని గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఆసుపత్రులకి తరలించగా భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పగా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ఐకాన్ ఆసుపత్రి ని ఆశ్రయించారు.రోగి పరిస్థితిని గమనించిన ఆసుపత్రి వైద్యులు, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాజు తగు పరీక్షలు చేసి అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాలనీ గమనించి మత్తు వైద్యులు శశిధర్ రెడ్డి సహకారం తో శస్త్ర చికిత్స చేసి రోగిని కాపాడుతారు. సుమారు 15రోజుల వరుస చికిత్స మరియు అబ్సర్వేషన్ అనంతరం రోగిని నేడు ఆరోగ్యకర పరిస్థితి లో డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రోగి బంధువులు వైద్యులు రాజు మరియు శశిధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవం కలిగిన వైద్యుల దగ్గర చికిత్స తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలని వైద్యులు రాజు అన్నారు. ఈ శస్త్ర చికిత్స లో శివ, బాబు రావు, సంతోష్ పాల్గొన్నారు.

## శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. దిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన దిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు- జైల్లోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ సుఖ్‌దేవ్ సుప్రీంను ఆశ్రయించాడు. విచారించిన సుప్రీం ధర్మాసనం సుఖ్‌దేవ్ పహిల్వాన్ అలియాస్ సుఖ్‌దేవ్ యాదవ్‌ను విడుదల చేయాలని జులై 29నే అదేశించింది. అయితే, అతడి ప్రవర్తనను విశ్లేషించిన శిక్షా సమీక్ష బోర్డు విడుదల చేసేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై సర్వోన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. 20ఏళ్ల పూర్తయినందున పహిల్వాన్ విడుదల సాధ్యం కాదని, శిక్ష తగ్గించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం అనుమతించినప్పుడే జైలు నుంచి బయటకు రాగలడని దిల్లీ ప్రభుత్వం చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## చందానగర్‌లో భారీ దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు.

# స్వార్థం లేని చిన్నన్న సేవలో పెద్దన్న..



## పదవులు లేకున్నా ప్రజాసేవలో..

### విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు

### పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు సేవా కార్యక్రమాలు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి): ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాల్యమంతా చౌదర్పల్లిలోనే గడిచింది. విద్యపై ఆసక్తితో ఆమనగల్, హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులు



పూర్తి చేసి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడే




వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి పలు సంస్థలు స్థాపించి విజయం సాధించారు.

**పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే సేవా కార్యక్రమాలు:**

విదేశాలలో స్థిరపడి వ్యాపారాలు, విలాసవంతమైన జీవితం వదిలిపెట్టి పుట్టిన ప్రాంతం రుణం తీర్చుకోవాలని తపనతో, నియోజకవర్గంపై ప్రేమతో, ప్రజలే తన కుటుంబంగా భావించి విద్య, వైద్యం,ఉపాధి, ఆలయాల అభివృద్ధి రంగాలలో అమూల్యమైన సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ప్రజాసేవకుడు సుంకిరెడ్డి.

తన తాత సుంకిరెడ్డి సుధాకర్ రెడ్డి పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, ఈ ట్రస్ట్ ద్వారా సొంతం ఊరిలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించారు. తన ఊరి చుట్టూ ఉన్న గ్రామాలకు కూడా వైద్య సేవలు విస్తరించాలని లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ స్థాపించి కల్వకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు.

**ప్రజా సేవే పరమాధి:**

పేద ప్రజలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవ ద్వారా 7150 మందికి సేవలందించారు. కంటి వైద్య శిబిరాలు, నిర్వహించి 8256 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. 426 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. పేదరికం వల్ల వైద్య చికిత్స చేసుకోలేని వారికి ఆర్థిక సమస్యలతో అనారోగ్యంతో చనిపోయిన 2800 మందికి ఆర్థిక సహాయం అందజేశారు.

**గ్రామాలు, ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత:**

గ్రామాలలో పేద ప్రజలు, రైతన్నలు పంటలు పండక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రైతన్నలకు,పాడి పశువులు కోలిపోయిన రైతులకు, ట్రాన్స్ఫార్మర్లు లేక ఇబ్బంది పడుతున్న చిన్న,సన్నకారు రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గూడు లేని నిరుపేద ప్రజల సొంతింటి కలను సాకారం చేశాడు.పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామాలలో మౌళిక సౌకర్యాల కల్పనలో భాగంగా గ్రామాలు తండాలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు గ్రామాల్లో, తండాలలో దేవాలయాల అభివృద్ధికి సహాయం అందించారు గ్రామాలలో అంతరించిపోతున్న గ్రామీణ



కలను ప్రోత్సహించారు.

**ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు మన్ననలు పొందుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**

**విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, సొంతంగా జీతాలు చెల్లించి విద్యాలయాలలో విద్యా వాలంటీర్లను నియమించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యనభ్యసించడం కోసం పేద విద్యార్థులకు లాప్టాప్లను పంపిణీ



చేశారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తూ ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారు. జాబు మేళ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు అండగా నిలబడ్డారు. మహిళ జాబు మేళలతో 200 మందికి పైగా ఉద్యోగాలు కల్పించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల ద్వారా ఎందరో మహిళలకు శిక్షణ అందించారు. యువత స్వయంకృషితో ఎదగాలని తపనతో స్వయం ఉపాధి కోసం నిరుపేద యువతకు చిరు వ్యాపారాల కోసం ఆర్థిక సాయం అందించారు.

**ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవే:**

ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం. భగవంతుని ఆశీస్సులు, ప్రజల అండదండలతో నిరంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల సేవకే నా జీవితం అంకితం.

## 20 కోట్లతో అధునాతన మినీ స్టేడియం నిర్మిస్తాం: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి): మఖ్తల్ క్రీడా మైదానంలో వృధాగా ఉన్నటువంటి భవనాలను తొలగించి 20



కోట్లతో రాష్ట్ర మొత్తం రోల్ మోడల్ గా చెప్పుకునే విధంగా అధునాతన మినీ స్టేడియంలో నిర్మిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో అధునాతన మినీ స్టేడియం నిర్మాణం కోసం మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఎండీ సోనీ బాలదేవితో కలసి మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మఖ్తల్ క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ శెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తనతో పాటు మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన ఎంతోమంది గతంలో ఈ గ్రౌండ్లో ఎవరు కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేసిన అమ్ముకున్న మన కన్నతల్లిని అమ్ముకున్నట్టు అవుతుందని ఆరోగ్య ప్రతిజ్ఞ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలోని ఎందరో ఈ క్రీడా మైదానంలో క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలను ప్రాక్టీస్ చేసుకుని జాతీయస్థాయిలో పాల్గొని ఎన్నో పథకాలు తెచ్చినటువంటి జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్మించినటువంటి భవనాల వల్ల ప్రస్తుతం క్రీడా మైదానం పూర్తిగా కుంచించు కపోయిందని దానివల్ల క్రీడాకారులు క్రీడలను ప్రాక్టీస్ చేసుకోవడానికి ఎలాంటి వీలు లేకుండా ప్లే గ్రౌండ్ ను తయారు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ నారాయణపేట జిల్లాలో గత ప్రభుత్వంలో క్రీడల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టింది లేదని ఎంతో నైపుణ్యత గల క్రీడాకారులు ఉన్నాయి జిల్లాలో ఉన్నటువంటి రెండు క్రీడా మైదానాలు కూడా క్రీడాకారులు ఉపయోగించుకునేందుకు ఇబ్బందిగానే ఉన్నాయని ఆయన అన్నారు. మఖ్తల్ క్రీడా మైదానం ఆరు ఎకరాలతో ఉండేది ఇక్కడ వేసవికాలంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ లకు కర్ణాటక, మహారాష్ట్రతోపాటు మన తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి క్రికెట్ క్రీడాకారులు నీ మైదానంలో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొనేవారు గత పాలకులు నిర్మించిన ఈ భవనాల వల్ల క్రీడాకారులకు ఇబ్బంది ఏర్పడింది నిరుపయోగంగా ఉన్న భవనాలను తొలగించి 20 కోట్లతో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టాయిలెట్స్, డ్రెస్సింగ్ రూమ్,రన్నింగ్ ట్రాక్,క్రికెట్,ఫుట్బాల్, ఇండోర్ గేమ్లను ప్రాక్టీస్ చేసుకోవడానికి వీలుగా జాతీయస్థాయి క్రీడాకారులు ప్రాక్టీస్ చేసుకునే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన అధునాతన మినీ స్టేడియం ఉండేటట్టుగా తీర్చిదిద్దుతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రస్తుతం క్రీడా



మైదానంలో ఉన్నటువంటి శిథిలావస్థకు చేరుతున్న ఇంటర్, మరియు డిగ్రీ కళాశాలను సంత బజార్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం కేటాయించినటువంటి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తిచేసి అక్కడికి ఈ రెండు కళాశాలలను తరలించి తరగతులు కొనసాగించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని క్రీడా మైదానంలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలను కూల్చివేసి 6 ఎకరాలలో అధునాతన మినీ స్టేడియాన్ని తీర్చిదిద్దాలనే తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఎండీ సోనీ బాలదేవి మఖ్తల్ పర్యటన ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

ప్రతి రోజు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను ప్రాక్టీస్ చేయడం వల్ల ఆరోగ్యం సమకూరుతుందని కాబట్టి విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా కష్టపడి ఉన్నత స్థాయికి వెళ్లి మీ తల్లిదండ్రులకు ఊరికి చదువుకున్న పాఠశాలతో పాటు దేశానికే మంచి పేరు తీసుకురావాలని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఎండీ సోనీ బాలదేవి అన్నారు.

గ్రామీణ స్థాయిలో విద్యార్థులు అన్ని ఆటలలో రాటు తేలి జాతీయ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొనేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.

రోజు కనీసం రెండు గంటలైనా క్రీడా మైదానంలో యువతీ,యువకులు తమకు నచ్చిన ఆటల్లో ప్రాక్టీస్ లో పాల్గొని ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పోటీ తత్వం వస్తుందని అదనపు కలెక్టర్ సంచిత్ గాగ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్. స్థానిక తాసిల్దార్ సతీష్ కుమార్ ఎంపీడీవో. జిల్లాలోని క్రీడా అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

# బహిర్భూమికి వెళ్లి వ్యక్తి మృతి

జమ్మికుంట, ఆగస్టు12( ప్రజాజ్యోతి ):



బహిర్భూమికి వెళ్లి జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు లో మంగళవారం ప్రమాదవశాత్తు పడి మహమ్మద్ జబ్బర్ ( 64 ) మృతి చెందినట్లు పట్టణ సిఐ రామకృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం... మహమ్మద్ జబ్బర్ అను వ్యక్తికి మతిస్థిమితం సరిగా ఉండదు అని తనకి ఎలాంటి త్రాడు దొరికిన తన పాయింట్ నడుముకి కట్టుకుని అలవాటు ఉంది అని తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఇంటి నుండి బయటకు వాష్ రూమ్ కి అని నాయిని చెరువు దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తుగా అందులో పడిపోయి ఈత రాక చనిపోయి పైకి తేలి ఉండగా చుట్టు ప్రక్కన ఉన్న వ్యక్తులు చూసి తమకి తెలియజేయగా వెళ్లి చూసేసరికి తన బాబాయి చనిపోయి ఉన్నాడని మహమ్మద్ ఇమ్రాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట, ఆగస్టు12 ( ప్రజాజ్యోతి ):



జమ్మికుంట మండలం మడిపల్లి కి చెందిన చెన్నాం రవి 29 సంవత్సరాలు మడిపల్లి సమీపంలోని రైలు పట్టాలపై ఎదో రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. మృతుని తల్లి మదునమ్మ, అన్న ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట బ్రాస్ బ్యాండ్ లో కూలి పని చేసేవాడని, మృతునికి వివాహం కాలేదని,మృతుని మరణానికి గల కారణం తెలియవలసి ఉన్నదని అన్నారు.మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి మార్చురీ లో భద్ర పర్చనైనట్లు తెలిపారు. మృతి కి గల కారణాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# కాంట్రాక్ట్ వైద్యాధికారులకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 12: జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ లో కాంట్రాక్ట్ పద్ధతిన నూతనంగా నియమింపబడిన వైద్యాధికారులకు జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో వారి ఉద్యోగము యొక్క విధి విధానాలు, ఆరోగ్య సేవలు అందించే విధానాలను తెలియజేశారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమము, జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన, హెచ్.ఐ.వి., తెలంగాణ హబ్ డయాగ్నోస్టిక్స్, మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకా కార్యక్రమము, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమము, జాతీయ అసంక్రామిత వ్యాదుల నియంత్రణ కార్య్యక్రమము లు వారికి వివరించి వాటిని ఎలా వారి పరిధిలో అమలుపరచాలి అనే వాటి పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్ మరియు నూతనంగా నియమించబడిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలి

## పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య

సుల్తానాబాద్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు సమాజం గుర్తించేలా ఎదగాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు కరీంనగర్ ఎమ్మెస్ కే సొసైటీ కి చెందిన వారు మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని




భూపతిపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ స్కూల్ బ్యాగ్స్ ఆట వస్తువులతో పాటు షూ టీవీ సుమారు 50 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ను అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి సమాజం గుర్తించేలా ఎదగాలని వారి ఎదుగుదలను వారి కుటుంబాన్ని కి అండగా నిలుస్తారని ప్రతి విద్యార్థి పట్టుదలతో విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక సౌలతలను ప్రభుత్వం చేకూర్చుతుందని అన్నారు అలాగే ఎమ్మెస్ కే సొసైటీ ప్రతినిధులను అభినందించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బషీరుద్దీన్ ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ప్రధానోపాధ్యాయులు కవిత పుష్పలత ఉపాధ్యాయులు పద్మ ప్రసన్న దుగ్యాల శ్రీనివాసరావు ఎమ్మెస్ కే ప్రతినిధులు కోటేశ్వర్ గౌతమ్ తో పటు పలువురు పాల్గొన్నారు.

# మోర్ సూపర్ మార్కెట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):

మంగళవారం కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ మోర్ సూపర్ మార్కెట్ లో తనిఖీలు నిర్వహించి గడువు దాటిన వస్తువులకు నోటీస్ లు జారీ చేసింది.. కరీంనగర్ కమాన్ చౌరస్తాలో గల మోర్ సూపర్ మార్కెట్ లో గడువు దాటిన నిత్యవసర సరుకులు అమ్ముతూన్నారన్న సమాచారం మేరకు కరీంనగర్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తనకిలు నిర్వహించారు.ఈ యొక్క తనిఖీ లొ మొదలగు గడువు దాటిన నిత్యవసర వస్తువులను గుర్తించి వాటిని డిస్పోస్ చేసి,నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు.



# అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి :సీఎం రేవంత్ రెడ్డి

- రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు
- విద్యుత్ పున: రుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ
- 24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లో సిద్ధం చేసుకోవాలి
- వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు మంజూరు పై నిర్ణయం
- భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)

అతి భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగదానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జ్ మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని




అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు.హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజ్ కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్ల వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూమూసి నది ఉధృతంగా పాడుతూనే నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వరదలు అనే పద్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్దరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు.రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు 12:-



జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్"లో అన్ని పాఠశాలలు పాల్గొనాలి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)

కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలోని అన్ని పాఠశాలలు పాల్గొనాలని, అన్ని పాఠశాలలో బుధవారం నుండి "బుధవారం బోధన" అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయ నమోదు, బుధవారం బోధన, ఇంగ్లీష్ క్లబ్ తదితర అంశాలపై మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్




మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం తదితర వివరాలు స్వచ్ఛ హరిత విద్యాలయ యాప్ లో నమోదు చేయాలన్నారు. విద్యార్థులు అవలంబిస్తున్న హ్యాండ్ వాష్ విధానం, విద్యార్థుల స్వీయ అభివృద్ధి, జీవన నైపుణ్యంలో ఇస్తున్న శిక్షణ తదితర వివరాలు నమోదు చేయాలనీ తెలిపారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, చేపట్టిన వివిధ కార్యక్రమాలు నమోదు చేయాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో కేంద్ర బృందం పరిశీలించి పాఠశాలలకు ర్యాంక్ ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగుతో పాటు సబ్జెక్టుల్లో మరింతగా రాణించేందుకు బుధవారం బోధన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని అన్నారు. ఈ బోధనలో భాగంగా ప్రతి బుధవారం గంట పాటు ఏదైనా ఒక సబ్జెక్టు, లైబ్రరీలోని పుస్తకం, ఇంగ్లీష్ నాలెడ్జికి సంబంధించిన పుస్తకాలు వంటివి చదివించాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్బులు ఏర్పాటు చేసి ఆంగ్ల విద్య పై విద్యార్థులు పట్టు సాధించేలా చూడాలన్నారు. ప్రభుత్వ విద్యార్థులు ఇంగ్లీష్ సంబంధిత కాంపిటీషన్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ రివ్యూలు రాయించాలని తెలిపారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వయకర్త వేణు ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి బిఆర్ఎస్ నాయకుల రాష్టారోకో

కొనరావుపేట: ఆగస్టు. 12(ప్రజా జ్యోతి)



యూరియా బస్తాలు లేక రైతులు అల్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు యూరియా కొరతను తీర్చాలని మల్కాపేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు సొసైటీ వద్ద పడిగాపులు కాస్తుంటే పాలకులు కొరతలేదని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు అరిగోస పడుతున్నారని సకలంలో రైతుబంధు అందక ఎరువులు లేక అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ఏ సమయంలో ఏమి కావాలో అవగాహన లేక ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు అబద్దాల మాటలు తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు మూడు నెలలు గడిచిన రైతులకు సన్నపు వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వలేదని అన్నారు రైతులకు యూరియా కొరత తీర్చడంతో పాటు బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సైన్స్ వింగ్ కళాశాలలో నూతన భవనం వినియోగంలోకి తేవాలి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)

కారా నగడ్డలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల( సైన్స్ వింగ్)లోని నూతన భవనంలో సౌకర్యాలు కల్పించి తరగతులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఈ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న స్క్రాప్ తొలగించాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలకు ఎటువంటి మరమ్మతులూ



చేపట్టరాదని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించాలని అన్నారు.కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 లక్షలు విద్యార్థులకు టాయిలెట్స్, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు, తరగతి గదుల్లో అత్యవసర మరమ్మతుల కోసం వినియోగించాలని అన్నారు. ఈ కళాశాలలో ఆరు తరగతులతో కూడిన నూతన భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ఆగిపోయినందున ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన డోర్లు, కిటికీలు, బ్లాక్ బోర్డ్స్, ఫర్నిచర్, బెంచీలు తదితర అవసరాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన భవనంలో తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకటరమణచారి ఉన్నారు.

# లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

## జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి( ప్రజాజ్యోతి), ఆగస్టు 12:

2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కాదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు-12:

ఆగస్టు 21 లోపు మైనారిటీలు వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు బౌద్దులు ,జైనులు పార్సికులు) నుండి వివిధ కోర్సులలో నాలుగు నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఆగస్టు 21,2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతి చెందిన బీజేపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

## - రూ.10వేలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హనుమంతు గౌడ్

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) :

కల్వచర్ల గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు బత్తిని నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెరుగు హనుమంతు గౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం ఆయన నర్సయ్య స్వగ్రామం కల్వచర్ల కీ వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులు భార్య స్వరూప, కుమారుడు రజనీకాంత్‌లను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు మొల్మురి శ్రీనివాస్, నర్సయ్య కుటుంబం ఆర్థిక పరిస్థితిని వివరించగా, వెంటనే స్పందించిన హనుమంతు గౌడ్ రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ కార్యకర్తల పార్టీ అని, వారి శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన తెలిపారు. బత్తిని నర్సయ్య మరణం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక చైర్మన్ కదరి కళాధర్ రెడ్డి, బీజేపీ నాయకులు దొంతుల సురేష్, గుండా శంకరయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సురేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గట్టు వామన్‌రావు హత్య కేసులో అసలు నిందితులకు శిక్ష తప్పదు

### - సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతించిన మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) :
గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం స్వాగతించారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచిందని




అన్నారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు శిక్షించబడితేనే వామన్‌రావు కుటుంబానికి నిజమైన న్యాయం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంథని పట్టణంలో నడిరోడ్డుపై ఒక అడ్వకేట్ దంపతులను చంపిన దారుణ ఘటనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆయన విమర్శించారు. నిష్పక్షపాత విచారణ జరగకుండా, అసలు హంతకులను కాపాడే ప్రయత్నం జరిగిందని ఆరోపించిన శ్రీధర్‌బాబు, కుమారుడు, కోడలిని కోల్పోయిన వృద్ధ తల్లిదండ్రుల వేదనను పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజాసంఘాలు సీబీఐ విచారణ కోసం పునపునా డిమాండ్ చేసినా, అప్పటి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదన్నారు. నాకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. చివరికి న్యాయమే గెలుస్తుందని శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు.

## లద్నాపూర్ గౌడ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) :
లద్నాపూర్ గ్రామ గౌడ్ సంఘం నూతన కమిటీనీ మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామంలోని



ఎల్లమ్మ తల్లి ఆలయంలో సభ్యులందరి ఆమోదంతో గౌడ సంఘం అధ్యక్షుడిగా పొన్నం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా వేముల సత్యనారాయణ గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎన్నుకున్న సంఘ సభ్యులు, కులబంధువులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ్ సంఘం అభివృద్ధి, ఐక్యత, సభ్యుల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానన్నారు

## ఆకాశ్ ఇన్విక్టస్ ఏస్ టెస్ట్

### - ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)
ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) 'ఇన్విక్టస్ ఏస్' పేరుతో ప్రత్యేక జాతీయ స్థాయి అర్హత, స్కాలర్‌షిప్ పరీక్షను ప్రారంభించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రిపరేషన్ కోసం రూపొందించిన 'ఆకాశ్ ఇన్విక్టస్' ప్రోగ్రాంలో ప్రవేశానికి ఈ పరీక్ష ఆగస్టు 24, 31,




సెప్టెంబర్ 7 తేదీల్లో జరగనుంది. నగరంలోని ఆకాశ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 100 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు, ఆకర్షణీయమైన నగదు బహుమతులు లభిస్తాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము రూ.300గా ఉంటుందని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలకు ఒకే రుసుము వర్తిస్తుందని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకునే వారికి 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఆన్‌లైన్ పరీక్షకు మూడు రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు దరఖాస్తు సమర్పించాలని, పరీక్ష తేదీకి ఐదు రోజుల ముందు అడ్మిట్ కార్డులు జారీ అవుతాయని వివరించారు. విద్యార్థులు https://anthe.aakash.ac.in/home వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని ఆకాశ్ సెంటర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఆకాశ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్ గౌడ్, రీజినల్ సేల్స్ గ్రోత్ హెడ్ రవి కిరణ్, బ్రాంచ్ హెడ్ నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)
మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి



నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వీ న్ ర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడమే కాకుండా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని వారు హర్షం వ్యక్తం చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్ రెడ్డి

**రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు**

**విద్యుత్ పున:రుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగేలా కార్యాచరణ**

**24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లో సిద్ధం చేసుకోవాలి**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు మంజూరు పై నిర్ణయం**

**భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-12:
అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి






అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.
లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు.
కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు. హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.
రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మూసి నది ఉధృతంగా పాడుతూనే నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వరదలు అనే పద్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు.
రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

### హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ల ను సక్సెస్ చేయండి

### మండల కార్యాలయాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేయండి

### కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి)
ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని కొత్తపల్లి బిజెపి మండలాధ్యక్షుడు కుంట తిరుపతి పిలుపునిచ్చారు.
భారతీయ జనతా పార్టీ సూచన మేరకు కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఖాజీపూర్ చౌరస్తా నుండి బావుపేట గ్రామంలోని అంగడి బజార్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించి, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఈరోజు నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చీనాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు . ప్రోగ్రాంలో భాగంగా మండల సమస్యలపై కుంట తిరుపతి మాట్లాడారు. అలాగే కొత్తపల్లి మండల ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ , రమేష్ , కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, వేముల అనిల్ కుమార్ ,సోమినేని కర్ణాకర్, గుడిసెల రంజిత్, కుమార్ ,పోర్తి అనిల్ ,బోనాల నరేష్ ,కడారి శ్రీనివాస్ ,ఇల్లందు ఆనంద్, బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం , బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ దినోత్సవం పురస్కరించుకుని పతాకావిష్కరణ

రాజన్న సిరిసిల్ల ఆగస్టు -12 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) సిరిసిల్ల లో జాతీయ గ్రంథాలయ దినోత్సవ సందర్భంగా కళాశాల లైబ్రేరియన్ ఎన్.సరోజ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ స్థాపనకు కృషి చేసిన ఎస్ఆర్ .



రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ దినోత్సవాన్ని జరుపుకుంటామని వారు తెలిపారు. ఎందరి జీవితాల్లో వెలుగు లోకి తేచ్చిన గ్రంథాలయాలు చాలా గొప్పవాని వారు తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు సామాజిక అంశాలు తెలుస్తాయని తద్వారా మనిషి ఉన్నత శిఖరాల్లోకి అధిగమించవచ్చని వారు తెలిపారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో ఉన్నారు కందుకూరి వీరేశలింగం పంతులుగారు. మన కళాశాలలోని గ్రంథాలయంలో పాఠ్యపుస్తకాలతో పాటు అనేక గ్రంథాలు పుస్తకాలు ఉన్నాయని వాటిని చదువుకొని విద్యార్థులు చైతన్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పీరమల్ ఫైనాన్స్ 'సమీక్ష' ఇప్పుడు జియోహాట్‌స్టార్, సన్ ఎన్ ఎక్స్ టి లో

వరంగల్,ఆగస్టు 12: (ప్రజాజ్యోతి)
పీరమల్ ఫైనాన్స్ రూపొందించిన 'సమీక్ష' కార్యక్రమం ఇప్పుడు జియోహాట్‌స్టార్, సన్ ఎన్ ఎక్స్ టి వంటి ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రసారం అవుతోంది. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వ్యక్తులు, చిన్న వ్యాపారాల నిజ జీవిత కథలను అందిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందిన ఈ సిరీస్‌లో సరైన మార్గదర్శకత్వం, పట్టుదలతో సాధారణ వ్యక్తులు ఎలా తమ జీవితాలను మార్చుకున్నారో చూపిస్తుంది.




ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు చేరుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యం.తాజా ఎపిసోడ్‌లో సినీ నటుడు బ్రహ్మాజీ, కాసోజు చారి జీవిత ప్రయాణాన్ని హృదయపూర్వకంగా పరిచయం చేశారు. తన కలల ఇంటిని సాధించుకునే క్రమంలో చారి ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాన్ని ఆయన భావోద్వేగపూర్వకంగా పంచుకున్నారు.ఈ సందర్భంగా పీరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ, "చిన్న పట్టణాల నుండి వచ్చిన స్వీయ నిర్మిత వ్యక్తులు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఆకాంక్షలకు ప్రతీకలు. 'సమీక్ష'లాంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక కథలను వెలుగులోకి తీసుకువస్తాయి" అని తెలిపారు.పీరమల్ ఫైనాన్స్ మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్ మాట్లాడుతూ, ""సమీక్ష' కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదు, మా కస్టమర్ల నిజమైన ఆశయాలను అర్థం చేసుకోవాలనే నిబద్ధతకు ప్రతిబింబం. కాగితపు పనులకు మించి, వారి ఉద్దేశాలు, కలల వైపు మేము చూడటం ముఖ్యమని ఇది తెలియజేస్తుంది" అని అన్నారు.దేశవ్యాప్తంగా 4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న పీరమల్ ఫైనాన్స్, 1,000కుపైగా ప్రదేశాలలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, 'సమీక్ష' ద్వారా మరింత ప్రజలకు చేరుకోవాలని సంస్థ భావిస్తోందన్నారు.

## బాసర ట్రైబుల్ ఐటికి ఐపీఎస్ విద్యార్థిని ఎంపిక

### అభినందించిన పాఠశాల యాజమాన్యం

సుల్తానాబాద్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో పదవ తరగతి




పూర్తి చేసిన అల్లేపు సహస్ర బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికయింది. సుల్తానాబాద్ మార్కండేయ కాలనీకి చెందిన అల్లేపు సహస్ర ట్రిబుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకులు అంటే రేవంత్ రెడ్డికి ఎందుకు అంత భయం

### ఎబివిపి రాష్ట్ర నాయకుడు పూజం కార్తీక్

కొనరావుపేట:ఆగస్టు. 12(ప్రజాజ్యోతి)
ఏబీవీపీ నాయకులు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు అంత భయమనీ ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పూజ%శీ% కార్తీక్ అన్నారు



కోనరావుపేట మండలంలోని ఏబీవీపీ నాయకులను ఉదయం ఐదు గంటలకు ముందస్తు అరెస్ట్ చేశారని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబీవీపీ ఎటువంటి పిలుపును ఇవ్వక ముందే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు అదేవిధంగా విద్యార్థులు నక్సలైట్ల లేక దొంగల లేక నేరస్థుల ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అన్నారు రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి కానీ విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని అన్నారు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చి అదేవిధంగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్లు స్కాలర్షిప్లు హాస్టల్లోకి కాస్మోటిక్ చార్జీలు అదేవిధంగా పాఠశాలలకు వంట గదిలో పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు మీ అక్రమ అరెస్టులతోటి విద్యార్థుల ఉద్యమాల్ని ఆపలేరని ఇదే తరహాలో మీరు వ్యవహరిస్తే విద్యార్థి నాయకులు తలుసుకుంటే గద్దె దింపే దాకా వదిలిపెట్టారని అన్నారు. అదేవిధంగా మీ రజా కర్ పాలన నడిపిస్తే తరిమి తరిమి కొడతామని అన్నారు. విద్య శాఖకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అక్రమ అరెస్టులు చేయడానికి మాత్రం కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల కన్వీనర్ ఇట్టిరెడ్డి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.